

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 31 మే 2025




# మా ఖాకీల గోడు... ఎవరికీ కనపడదా..?

సెలవుల్లేని ఉద్యోగం 24 గంటలూ పనే



- రాజకీయ నాయకుల ఒత్తిడి
- కుటుంబాలకు దూరం
- వారాంతపు సెలవు ఎక్కడ
- ఒత్తిడికి గురవుతున్న పోలీస్ యంత్రాంగం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ఖాకీ డ్రెస్ వేసుకుని, లాఠీ పట్టుకుని, పైకి అంతా గాంభీర్యం, కానీ అంతా ఆవేదనే. ఎందుకంటే జీవితాల్లో అశాంతి. అభద్రత. నిత్యం ఖాళీగానే ఉన్నట్టు కనిపిస్తారు. ఒకసారి డ్యూటీలో జాయిన్ అయితే ప్రతి నిమిషమూ అదే ఆలోచన ఎక్కడ ఏమైపోతుందోననే భయం. ఏదైనా జరిగితే ఉన్నతాధికారులు ఏమంటారోనని ఆందోళన, కుటుంబంతో గడపలేదు, అలాగని జీవనాధారమైన ఉద్యోగాన్ని వదలలేదు. పండుగైనా, పబ్బమైనా సెలవు ఉండదు. నిత్యం శాంతిభద్రతలే. దీంతో ఒత్తిడికి గురవుతున్నారు పోలీసులు. సమాజంలో పోలీసుల పాత్ర కీలకమైంది. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే శాంతి భద్రతలు బాగుండాలి. వాటిని పరిరక్షించే ప్రధాన బాధ్యత పోలీసు వ్యవస్థది. ఈ వ్యవస్థ విలువైనది. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల కనుసన్నల్లోనే పోలీసు వ్యవస్థ నడుస్తుంటుంది. గతంలో కొన్ని విషయాల్లో ప్రజలకు తెలియకుండా పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు రాకుండా జరిగేవి. ఇవాళ నేరుగా ప్రభుత్వం ఏమి చెబితే అది చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఇదొక ఒత్తిడికి కారణం. ఎంత పెద్ద అధికారి అయినా పైన వారి మాట వినకపోతే ఎక్కడికో బదిలీ అవుతారు. లేదా పోస్టింగ్ లేకుండా కూర్చోవాల్సి ఉంటుంది. ఇవన్నీ రాజకీయ కారణాల వచ్చే ఒత్తిళ్లు. గతంలో ఒక ప్రాంతంతో ఒకసామాజిక వర్గం ప్రాబల్యం ఎక్కువ ఉంటే. అక్కడ వేరే సామాజికవర్గాలకు చెందిన అధికారులను నియమించేవారు. ఇవాళ పరిస్థితి మారింది. ఈ పరిస్థితుల్లో కొందరికి పోస్టింగ్లు కూడా ఉండవు. ఉన్నా మంచి సరైన ప్రాంతాలు ఉండవు. రాజకీయ నేతలకు లంచాలు ఇచ్చి, పోస్టింగ్లు వేయించుకునే పరిస్థితి ఏర్పడింది. ఈపరిస్థితుల్లో కొందరు ఏ పోస్టింగ్ లేకుండా కూడా ఉన్నారు.

**వారాంతపు సెలవు ఎక్కడ..?**

దాదాపు అన్ని డిపార్ట్మెంట్లలో వీక్లీ ఆఫ్ పద్ధతి అమల్లో ఉంది. కానీ, ఒక్క పోలీస్ శాఖలో మాత్రమే

మిగతా 2లో

# డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఏకైక మార్గం

- ప్రతీ విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు
- పాఠశాలలు, కళాశాలల్లో డ్రాప్ బాక్స్‌లు పెట్టాలి
- 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి
- మాదక ద్రావ్యాల నిషేధంపై పోస్టర్లు విడుదల
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు, ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడమే ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సంయుక్తంగా స్పష్టం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి నార్కోటిక్స్ కంట్రోల్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించి మాదక ద్రావ్యాలు డ్రగ్స్‌వినియోగంవల్ల కలిగే దుష్ప లితాలను యువతకు పెద్ద ఎత్తున వివరించడమే కాకుండా, జిల్లాలో పూర్తిస్థాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్‌ను పూర్తి స్థాయిలో నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతీ విద్యాసంస్థలో అవగాహనా కార్యక్రమాలను విస్తృతం చేయాలన్నారు. త్వరిత గతిన అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ పాఠశాల, కళాశాలలో డ్రాప్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా డీ అడిక్షన్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో వసతులు కల్పించి, వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. సంకల్పం గోడ పత్రికలను పెద్ద ఎత్తున ప్రచురించి, విస్తృత స్థాయిలో పంపిణీ చేయాలని, మహిళా సంఘాలకు సైతం పంపిణీ చేయాలని సూచించారు. ఔషద నియంత్రాణాధికారులు సంయుక్తంగా మందుల షాపులను

మిగతా 8లో

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

- యోగ చేస్తే ఎలాంటి మెడికల్ ఖర్చు ఉండదు
- జిల్లాలో ఆరు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం
- ప్రజలందరు యోగ కార్యక్రమంలో పాల్గొనాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఉత్సవాలలో బాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రీ మెగా యోగ కార్యక్రమం శుక్రవారం ఉదయం స్థానిక పోలీసు శిక్షణ మైదానం నందు 4వేల మందితో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారిణి భరణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సుధారాణి ముఖ్యఅతిథిదులుగా పాల్గొన్నారు. యోగ కార్యక్రమం అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో 4 వేల మంది యోగాసనాలు చేయడం జరిగిందని తెలిపారు. సమయం ఉన్నపుడు ప్రతి ఒక్కరు యోగ చేయడంవల్ల ఎలాంటి మెడికల్ ఖర్చులు ఉండవని తెలిపారు. మే 21 నుండి జూన్ 21వరకు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేశారని, జిల్లాలో ఆరు యోగ కార్యక్రమాలు

మిగతా 2లో

# శెట్టిపల్లి భూములకు త్వరలో మహర్దశ

- సమస్యను పరిష్కరించి యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తాం
- తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి



5లో

# ఎస్వీబీసీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర భక్తి ఛానెల్లో ప్రసారమౌతున్న కార్యక్రమాల నాణ్యత, అభివృద్ధిపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు ఈఓ జె.శ్యామలరావు కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. టీటీడీ ఛైర్మన్ మాట్లాడుతూ ఎస్వీబీసీలో మరింత నాణ్యమైన కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. శ్రీవారి భక్తులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాలకు రూప కల్పన చేయాలని తద్వారా వీక్షకుల సంఖ్య పెంచవచ్చునన్నారు. ఈఓ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించడంతో పాటు యువతకు చేరువయ్యేలా



మిగతా 2లో

## ఎస్వీబీసీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలు ప్రసారం చేయాలని తెలియజేశారు. అంతకు మునుపు సాంకేతిక మరియు కంటెంట్ నిపుణులు శ్రీనివాసరెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్ ఎస్వీబీసీ కార్యక్రమాల ప్రమాణాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా పలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓ, సీఈఓ ఎస్వీబీసీ ఇంచార్జి వీరబ్రహ్మం, ఎస్వీబీసీ ఓఎస్డీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కడప మహానాడు సక్సెస్

### మహానాడుకు విచ్చేసిన నాయి బ్రాహ్మణులందరికీ పాదాభివందనం

### టీటీడీ పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** కడపలో మూడు రోజులపాటు జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం విజయవంతమైందని, పార్టీ నాయకుల్లో కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని రాష్ట్ర నాయిబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు, టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారామ్ తెలిపారు. తిరుపతిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మూడు రోజులు జరిగిన మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసి విజయవంతం చేసిన నాయి బ్రాహ్మణ సోదరులందరికీ పాదాభివందనాలు తెలిపారు. మూడు రోజులపాటు కడపలో జరిగిన మహానాడుతో జిల్లా అంతా పసుపు మయం అయిందని, ప్రపంచంలోని తెలుగు వారంతా గర్వపడేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారందరికీ న్యాయం జరగడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చంద్రబాబు నిర్ణయాలు తీసుకున్నారన్నారు. నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర ద్వారా ఎన్నో సమస్యలను లోకేష్ స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కార దిశగా చొరవ చూపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులకు అన్ని దేవాలయ పాలకమండలిలలో చోటు కల్పించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల మనమంతా చంద్రబాబు, నారా లోకేష్ లతోపాటు పార్టీకి ఎప్పుడు విధేయతతో ముందుకు కొనసాగాలని టీటీడీ పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం నాయి బ్రాహ్మణ సోదరి సోదరీమణులందరికీ సూచించారు.

## నేడే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్‌లకు సంబంధించి జూన్ నెల పెన్షన్లు ఒకరోజు ముందుగానే అనగా మే 31న పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ మే 31 ఉ.6.30 గం.ల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని,అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని ఎంపీడిఓలు, మున్సిపల్ కమిషనర్లు ఈ పంపిణీని పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ నెలకు సంబంధించి 2,63,776 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు రూ.112.73 కోట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## సబ్సిడీపై పండు ఈగ బుట్టలు సరఫరా



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని మామిడి రైతులకు సబ్సీడీ ద్వారా పండు ఈగ బుట్టలు పంపిణీ చేస్తున్నట్లు ఉద్యాన వన అధికారి సాగరిక తెలిపారు. పండు ఈగలు వల్ల జరిగే నష్టాన్ని నివారించడానికి ఒక బుట్ట 3 ల్యూర్లు కలిపి 11రూ అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.బుట్టలు కావాల్సిన రైతులు భూమి పట్టాదారు పాసు బుక్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఎంఆర్వో కార్యాలయం పక్కన ఉన్న రైతు సేవా కేంద్రంలో ఇచ్చి బుట్టలు తీసుకోవాలని సూచించారు.ఒక ఎకరాకు 8బుట్టలు 2 ఎకరాకు పైన ఉంటే 20 బుట్టలు తీసుకోవాలని సూచించారు. సోమవారం నుండి బుట్టలు అందుబాటులో ఉంటాయి అని ఆమె తెలిపారు.

## ఎస్వీ మ్యూజియంలో టీటీడీ చైర్మన్ తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఎస్వీ మ్యూజియం ఆధునీకరణ పనులను టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి తో కూడి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. టీసీఎస్ సంస్థ కింద రూపొందిస్తున్న గ్యాలరీలను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.తిరుమల క్షేత్ర చరిత్ర, వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా, భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ ఆరోగ్య శాఖ, ఇంచార్జ్ చీఫ్ మ్యూజియం ఆఫీసర్ సోమన్నారాయణ, హెల్త్‌ఆఫీసర్ మధుసూదన్, ఏవిఎస్వో విశ్వనాథ్, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్ పాల్గొన్నారు.



## మా కాఖీలగోడు... ఎవరికి కనబడదా..?

(మొదటి పేజీ తరువాయి)

వారాంతపు సెలవు అమలుకావడం లేదు. దీంతో కుటుంబానికి, పిల్లలకు దూరంగా ప్రతిరోజూ దాదాపు 18 నుంచి 20 గంటలు పోలీసులు విధుల్లో ఉండాల్సి వస్తోంది. అయితే, పోలీసులు ముఖ్యంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐ, ఎస్ఐ స్థాయి సిబ్బంది అధికంగా క్షేత్ర స్థాయిలో పనిచేస్తుంటారు. దీంతో వీరు నిరంతరం విసుగు, మానసిక లోనవుతుంటారు. ఒత్తిడికి ఈ క్రమంలో పోలీసులకు ఉన్న చిరకాల వీక్లీ ఆఫ్ అంశాన్ని ఎలాగైనా అధిగమించాలనే ఉద్దేశంతో గతంలో పలుమార్లు ఉన్నత స్థాయి చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ స్థాయి అధికారులు ఎన్నో ప్రయత్నాలు చేశారు. పోలీస్ స్టేషన్ల సిబ్బందిలో ప్రతి రోజూ 80 శాతం విధుల్లో ఉండేలా, మిగతా 20 శాతం సెలవు తీసుకునేలా ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఈ ప్రకారం మూడేళ్ళ క్రితం పోలీసులకు వీక్లీ ఆఫ్ ఇవ్వడాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. కానీ ఎన్నికలబందోబస్తు తదితర విధుల నేపథ్యంలో వీక్లీ ఆఫ్లు ఇవ్వడం, తీసుకోవడం సాధ్యం కావడం లేదు. దీంతో అధికారులు వెసులుబాటు ఉంటేనే ఆఫ్ ఇవ్వడం కుదురుతోందనే వాదనను తెరపైకి తీసుకొచ్చారు. దీంతో వీక్లీ ఆఫ్ అందని ద్రాక్షగానే తయారయ్యింది. యూనిఫాం డిపార్ట్మెంట్ కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో విధులకు హాజరు కావడం తప్పనిసరి అవుతోంది. రాత్రిపూట విధులు నిర్వహించిన వారు మరుసటి రోజు వీక్లీ ఆఫ్ తీసుకునే వెసులుబాటును కల్పిస్తున్నా, అవసరాలను బట్టి మళ్లీ పిలిపించుకుంటున్నారు. సిబ్బంది కొరత కారణంగా కొన్నిచోట్ల సిబ్బంది ఉన్నా మరికొన్నిచోట్ల, మొత్తంగా పోలీసులకు వీక్లీ ఆఫ్ అమలు కావడం లేదు. పెరిగిన పనిభారం కారణంగా ముఖ్యం గా కానిస్టేబుల్ స్థాయిలో తీవ్ర ఒత్తిడిలో నలిగిపోతున్నారు.కానిస్టేబుల్ నుంచి సీఐ స్థాయి వరకు వీక్లీ ఆఫ్ వర్తించేలా గత ప్ర భుత్వం 2019 జూన్లో ఉత్తర్వులు ఇచ్చింది. స్టేషనులోని మొత్తం సిబ్బందిలో ప్రతి ఏడుగురిలో ఒకరు చొప్పున ప్రతి రోజూ వీక్లీ ఆఫ్ తీసుకోవాలి. సిబ్బంది పూర్తి స్థాయిలో ఉన్నచోట కూడా స్టేషన్ అధికారి దయపైనే వారాంతపు సెలవు ఆధారపడి ఉంటోంది. పోలీసులకు కుటుంబంతో సరదాగా గడపాలన్న, విహారయాత్రలకు వెళ్లాలన్నాసెలవు దొరకని పరిస్థితి నెలకొంది. వారికున్న సీఎల్లు సైతం మిగిలిపోతున్నాయి. వీఐపీల తాకిడితో అదనపు విధులు నిర్వర్తించాలి. ఈ విధులకు సంబంధించి ప్రత్యేక ఖర్చులు ఇవ్వాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకున్నది లేదు. కొత్త సిబ్బంది వస్తే వారంతరపు సెలవులకు అవకాశం ఉంటుందనే చర్చ పోలీస్ శాఖలో జరుగుతోంది. ప్రతి ఒక్కరూ కుటుంబంతో గడపాలని కోరుకుంటారు. విధి నిర్వహణలో పోలీసులకు సమయానికి భోజనం దొరకని పరిస్థితి ఉంటుంది. దీంతో అనారోగ్యం బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. సెలవులు ఉంటే పోలీసులకు విరామంతో పాటు పని ఒత్తిడిని సైతం తగ్గించి నట్లవుతుందని పలువురు పేర్కొంటున్నారు. పోలీసు ఉద్యోగంలో 24 గంటలు అందుబాటులో ఉన్నా నెలలో నాలుగు రోజుల సెలవులు కూడా ఉండటం లేదు. దీంతో మానసికంగా, నష్టపోతున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. వీక్లీ ఆఫ్ ప్రకటించి ఆరు సంవత్సరాలు అవుతున్నా మా వరకు వచ్చేసరికి అమలు కావడం లేదు. వీక్లీ ఆఫ్ అటుంచితే, వ్యక్తిగత సెలవు పెట్టాలన్నా, మా విధుల్ని మరొకరికి అప్పగించి రావాల్సి వస్తోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుంటే పర్సనల్ లీవు లీవ్ దొరకడం కష్టం. వారానికి ఒకసారి కూడా భార్యాపిల్లలకు సమయం కేటాయించలేకపోతున్నాం. వీక్లీ ఆఫ్ల గురించి గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కొంత మంది కింది స్థాయి ఉద్యోగులు ఆవేదన చెందుతున్నాడు.

**ఏమని వచ్చాం.. ఎలా బతుకుతున్నాం...?** ఇటీవల పోలీసుల తీరు మారిపోయింది. టార్గెట్ల కారణంగా కేసులు పెట్టడం, ఛలానా కట్టించడం ఇదే పనై పోయింది. దీంతో పోలీసుల పట్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. ముఖ్యనేతల బందోబస్తులు, పండగలు, పబ్బాలకు బందోబస్తులు, నైటు రౌండ్లు వంటివి ఉండాలే కానీ, ఒక ప్లాన్ ప్రకారం ఉండాలి. ఒక ముఖ్యనేత ప్రచారానికి వస్తే మొత్తం పోలీసులంతా అక్కడకు వెళతారు. వాళ్లకు కనీసం మంచినీళ్లు ఇచ్చే దిక్కు ఉండదు. ఎండైనా, వానైనా, చలైనా నిలబడి డ్యూటీ చేయడమే కానీ చేయాలి. అది వారి డ్యూటీ. అంత గొప్ప డ్యూటీ చేసేవారికి కనీసం సౌకర్యాలు ఉండాలి కదా! ఏమీ లేక "పోవడం వల్లే ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఇది పోనుపోను వాళ్లలో చిరాకు పెంచుతోంది. ఎందుకని వచ్చాం, ఏం చేస్తున్నాం, ఎలా బతకాలనుకున్నాం, ఎలా బతుకుతున్నాం, ఈ ఒత్తిడితో కొంత మంది అనారోగ్యాల పాలవుతున్నారు. జీతాలు సరిపోక అప్పులు చేసి, తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు నెలనెలా ఈ.ఎం.ఐ.లు కట్టలేక పోలీసులు సతమతమవుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించి సరైన మౌలిక సదుపాయాలు కల్పించి తమ వేతనాలు పెరిగేలా చూడాలని పోలీసులు కోరుతున్నారు.

## చంద్రబాబుకు రుద్రకోటి శుభాకాంక్షలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు కడప మహానాడులో రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చంద్రబాబును కలిసి శ్రీవారి ప్రసాదాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ల నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహద పడుతుందన్నారు. బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్‌తో పాటు, దేవాలయ పాలకమండలిలలో చోటు కల్పించాలని ఒక తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే నిర్ణయం తీసుకోవడం ఆ పార్టీకి జీవితాంతం నాయి బ్రాహ్మణ సోదరి సోదరీమణులందరూ రుణపడి ఉండాలని చెప్పారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా నాయి బ్రాహ్మణులు రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని రుద్రకోటి సదాశివ గుర్తు చేశారు. ఏదిఏమైనా కడపలో మూడు రోజులు జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు విజయవంతం కావడంతో నాయకులు, కార్యకర్తలు, నాయి బ్రాహ్మణులలో మరింత ఉత్సాహాన్ని మనోధైర్యాన్ని ఇచ్చిందని చెప్పారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వయించాలని ప్రభుత్వం ఆదేశించియున్నారని, అందులో భాగంగా జిల్లాలో ఇప్పటికే రెండు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పెనుమూరు మండలం, పులిగుండు, చౌడేపల్లి మండలం, బోయకొండ, కుప్పం నియోజకవర్గంలో ననియాల, కంగుంది పోర్టులో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ ఒకటి నుండి జిల్లా వ్యాప్తంగా జిల్లాలో 500 మందికి మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇప్పించడం జరిగిందని వీరి ద్వారా జిల్లాలో 6 వేల మందికి శిక్షణ ఇప్పించి జూన్ ఒకటి నుండి జూన్ 20 వరకు ప్రతి మండలంలోనూ గ్రామంలోనూ యోగా గురించి పూర్తి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేయడమేమనగా సమయం ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని, ఎలాంటి మెడికల్ ఖర్చు ఉందని తెలిపారు. యోగ గురించి పూర్తి అవగాహన చేసుకొని యోగ ప్రాణాయామం చేయడం వల్ల ప్రశాంతత, ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా, శ్వాస పెరుగుతుందని అందుకోసం ప్రతి ఒక్కరు ప్రతి రోజు యోగ చేసుకోవాలని చూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్,ఆర్డీఓ.భవాని, జడ్పీ సిఈఓ రవి కుమార్ నాయుడు,సిపి ఓ.సాంబశివ రెడ్డి,ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి,జిల్లా పర్యాటక శాఖ అధికారిణి గౌరి, జిల్లా అగ్నిమాపక అధికారి పెద్దిరెడ్డి, మెప్మా పీడీ రాధమ్మ, డ్వామా ఏపిడి మల్లి ఖార్జున, డియల్‌డిఓ రవి కుమార్,స్త్రీ శు సంక్షేమ శాఖ పిడి. వెంకటేశ్వరి, దేవాదాయశాఖ సహాయం కమిషనర్ చిట్టెమ్మ, యోగ గురువు శ్రీనివాసులు నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## మే నెలలో పూసే పుష్పాలు సందడి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**

దేవుడిచ్చిన ప్రకృతిలో అనేక వింతలకు విశేషాలకు నిలయం, అదేవిధంగా అరుదుగా మే నెలలో మాత్రమే పూసే పుష్పాలు చంద్రగిరి నియోజకవర్గ పాకాల మండలం కావలివారి పల్లి పంచాయతీ నందు టిడిపి మహిళా నాయకురాలు కృష్ణమనేని సావిత్రి ప్రభాకర్ నాయుడు ఇంటి ఆవరణంలో శుక్రవారం మే డే పుష్పాలు అందంగా వికసించాయి.

## కౌమార దశలోనే జాగ్రత్తలు అవసరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** కౌమార దశలో బాలికల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సీడీపీఓ మెహబూబి తెలిపారు. శుక్రవారం బూధనం గ్రామంలో కిశోరి వికాసం-వేసవి సెలవులు కార్యక్రమంలో బాగంగా కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్యం నుంచే పొదుపు నిర్వహణ ఆర్థిక వ్యవహారాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలపై వివరించారు. అదఘే విధంగా యుక్త వయస్సు వచ్చే సమయంలో బాలికల తల్లులు వారితో సన్నిహితంగా ఉంటూ వారిలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయస్సు రాగానే పెళ్లి చేయడం మంచిది కాదని దీంతో పలు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు చుట్టు ముడతాయని తెలిపారు. చిన్న వయస్సులో వివాహం పిల్లలు కనడం వలన రక్త హీనత సమస్య వచ్చే అవకాశం ఉంటుందని తల్లీ బిడ్డకు ప్రాణాలకే ప్రమాదమన్నారు. చిన్న వయస్సులో వివాహం చేస్తే చట్ట పరమైన ఇబ్బందులు ఉన్నాయిని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ జ్యోతి కిరణ్, సూపర్‌వైజర్ రేణుకమ్మ, మహిళా కార్యదర్శి జయలక్షి, కార్యకర్తలు సుమతి, ముత్యాలమ్మ, ఆశ వర్కర్‌లు, కిశోరి బాలికలు, తల్లులు, పాల్గొన్నారు.




## జూన్‌లో ముందుగానే వచ్చిన ఫించన్ పండుగ

**వాకాడు, మేజర్‌న్యూస్:** జూన్ 1వ తేదీ ఆదివారం అయినందున రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను ముందుగానేమే 31వ తేది ఇవ్వమని ఆదేశాలు స్పష్టంగా జారీ చేయడం జరిగిందని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు సచివాలయ సిబ్బందికి ముందస్తు సూచనలు సలహాలు ఇచ్చారు. వాకాడు మండలం మొత్తం 5229 పెన్షన్లకు 2 కోట్ల 22లక్షల 70,500 రూపాయలు శుక్రవారం సాయంత్రం లోపు సంబంధిత వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు జమచేయబడి ఉన్నవని, అవి శనివారం ఉదయం 7 కల్లా పెన్షన్ ప్రక్రియ మొదలుపెట్టి మధ్యాహ్నం 3 గంటలలోపు 100% పూర్తి చేయమని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. జూన్ 12వ తేదీన కొత్తగా మంజూరైన 54 వితంతు పింఛన్లకు రేపు నెల నిధులు విడుదల చేస్తామన్నారు.



## రేషన్ డీలర్ల కాటాలు, ఈపాస్ మిషన్లు తనిఖీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని రేషన్ షాప్ డీలర్ల కు సంబంధించిన కాటాలను, ఈ పాస్ మిషన్లను తిరుపతి జిల్లా అధికారి వీరేంద్ర కుమార్ తనిఖీ చేశారు. శుక్రవారం వాకాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల పరిధిలోని రేషన్ షాపు డీలర్లకు సంబంధించిన కాటాలను, ఈపాస్ మిషన్లకు సంబంధించి చిన్నచిన్న లోపాలను సరి చేశారు. వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని డీలర్లకు సంబంధించిన ఈపాస్ మిషన్లను పరిశీలించామన్నారు. మండలంలోని డీలర్లను తహసిల్దార్ కార్యాలయం వద్దకు పిలిపించుకుని ఈపాస్ మిషన్లను పరిశీలించామన్నారు.



## పౌర హక్కులపై అవగాహన అవసరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా చిల్లకూరులోని కృష్ణాపురం గిరిజనకాలనీలో పౌర హక్కులపై తహసిల్దార్ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ రైతుప్రధాన కార్యదర్శి కొండా రామచంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ నెల్లూరు రామూర్తి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కాటూరు నవీన్ చంద్ర, బిసి సంఘ నాయకులు బెల్లంకొండ రాజేంద్ర, సోమశేఖర్, ఎస్ఐ సురేష్ బాబు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నెంబర్ ఏసుపాక పెంచలయ్య, డివిఎంసి సభ్యులు మాకని వెంకటేశ్వర్లు. ఆర్ఐ పూర్ణ, విఆర్ఓ గిద్దలూరు రమణయ్య, ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**కోట, మేజర్‌న్యూస్:** జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు శనివారం ఉదయం 7గంటల నుంచి పంపిణీ చేయనున్నట్లు కోట మండల అభివృద్ధి అధికారి నాయక్ పేర్కొన్నారు. ఎంపీడీఓ నాయక్ చరవాణిలో సంభాషిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీ ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఈనెల 31వతేదీ ముందస్తుగానే పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలో 6279 మందికి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రూ.2.90 కోట్లు పంపిణీ చేస్తామన్నారు. కొత్తగా విడుదలైన పెన్షన్లను త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు.

### ప్రైవేట్ వాహనాలకు నిలయంగా
## సబ్ రిజిస్టర్ కార్యాలయం అండర్ గ్రౌండ్ పార్కింగ్

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ వాహనాలకు నిలయంగా ప్రభుత్వ సబ్ రిజిస్టర్ కార్యాలయం అండర్ గ్రౌండ్ పార్కింగ్‌గా మారిన వైనం.కుప్పంలో కనబడుతుంది.కార్యాలయ సిబ్బందికి కేటాయించిన అండర్ గ్రౌండ్ పార్కింగ్ ను కొంతమంది ప్రైవేటు వ్యక్తులు,రాజకీయ నాయకులు రాత్రి, పగులు అక్కడే కార్లు పార్కింగ్ చేయడంతో వివిధ పనుల నిమిత్తం కుప్పం వచ్చే జనం పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనాలని ఎక్కడ పార్కింగ్ చేయాలో తెలియక కుప్పం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణ చుట్టుపక్కల పార్కింగ్ చేసి వెళ్తున్నారు.దీంతో కార్యాలయ సిబ్బంది తమ వాహనాలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంకు వచ్చే వినియోగదారుల సైతం బయట ప్రధాన రహదారిపై వాహనాలు నిలిపి ఛీత్కారాలకు గురవుతున్నారు. వాహనాలు నిలిపే వారిని కార్యాలయ సిబ్బంది ప్రశ్నిస్తే ఎవరూ పట్టించుకోక పోవడంతో కార్యాలయ సిబ్బంది సైతం వారిని ప్రశ్నించడం లేదు. ప్రశ్నించేవారు లేకపోవడంతో నిత్యం వాహనాలు పార్కింగ్ కేంద్రంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణ తయారయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సబ్ రిజిస్టర్ కార్యాలయం, తాసిల్దారు ఆవరణలో ఇతర ప్రైవేటు వాహనాలు నిలుపుకుండా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బంది, వినియోగదారులు కోరుతున్నారు.





## సివిల్ రైట్స్ డే

### గ్రామంలో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోండి : తహసిల్దార్ ఎన్ శరత్ బాబు

**తడ, మేజర్‌న్యూస్:** సివిల్ రైట్స్ డే కార్యక్రమం కాదలూరు పంచాయతీ కాదలూరు ఎస్సీ కాలనీ నందు శుక్రవారం తహసిల్దార్ ఎం.శరత్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ ఈ సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో మీ గ్రామంలో ఉన్న ఏ సమస్య అయినా ఇక్కడికి వచ్చిన అధికారులకు తెలియపరిచి సమస్య పరిష్కరించుకోవాలని తెలియజేశారు. తాగునీరు, డ్రైనేజీ సమస్య, పక్కా గృహాలు, పోలీస్ స్టేషన్ సమస్యలు, గ్రామంలో ఉన్న ఏ సమస్య అయినా వచ్చిన అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ప్రతి అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో చేర్పులు మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి నెల ఇంటింటికి వచ్చి ఇచ్చే రేషన్ బియ్యం వచ్చే నెల నుండి రేషన్ షాప్ వద్దకే వెళ్లి తీసుకోవాలని, ఆరోగ్యం సరిలేక మంచం మీద ఉన్నవాళ్లకి, 65 సంవత్సరాల పైబడిన వాళ్లకు, వికలాంగులకు, రేషన్ డీలర్ ఇంటి వద్దకు వచ్చి రేషన్ అందజేస్తారని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తడ మండలంలోని అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైట్ గోల్డ్ షోరూమ్ ప్రారంభం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** బంగారాన్ని నగదు రూపంలోకి మార్చుకోవాలనుకునే వారు వైట్‌గోల్డ్ సంస్థను సంప్రదించాలని సంస్థ సేల్స్ హెడ్ మిథున్ శెట్టి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడవ షోరూమ్‌ను తిరుపతిలో ప్రారంభించారు. తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని స్మార్ట్ బజార్ ఎదురుగా వైట్ గోల్డ్ సంస్థ కార్యాలయంను శుక్రవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం గోల్డ్‌లోన్ సంస్థలు చాలా ఉపయోగంగా ఉన్నాయని తెలియజేశారు. ప్రజలు కూడా వైట్‌గోల్డ్ సంస్థలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంస్థ సేల్స్ హెడ్ మిథున్ శెట్టి, సేల్స్ మేనేజర్ సల్మాలు మాట్లాడుతూ పాత, వాడకానికిలేని బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడంలో వైట్ గోల్డ్ నిపుణత కలిగిన సంస్థ అని తెలిపారు. కేవలం 30 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే నగదును అందిస్తుందన్నారు. ఆర్థిక అవసరాల సమయంలో బంగారం విక్రయించదలచిన వారికి గౌరవప్రదమైన పద్ధతులతో కూడిన తేలికపాటి మార్గాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



## మార్కెట్‌లో మౌళిక సదుపాయాలు మెరుగుపరుస్తాం: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి పొలిటికల్, మేజర్‌న్యూస్:** ఇందిరా ప్రియదర్శినీ కూరగాయల మార్కెట్‌లో వాటర్‌ట్యాంక్‌లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మార్కెట్‌లో మౌళిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని ఆయన చెప్పారు. శుక్రవారం సాయంత్రం కూరగాయాల మార్కెట్‌లో కాంట్రాక్టర్ అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి ఏర్పాటు చేసిన రెండు వాటర్ ట్యాంక్ లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మార్కెట్‌కు వచ్చే వారికి ముఖ్యంగా రైతులకు, కూలీలకు, కొనుగోలుదారులకు తాగునీటి సమస్య వాటర్ ట్యాంకుల ఏర్పాటుతో పరిష్కారమైందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. మార్కెట్‌లో స్ట్రీట్ లైట్స్, టాయిలెట్స్‌ను ఏర్పాటు వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. రోడ్డుపై వ్యాపారం సాగిస్తున్న చిరు వ్యాపారులకు షెడ్స్ ఏర్పాటు చేసే అంశం కార్పోరేషన్ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. వ్యాపారం ఎలా సాగుతోంది, కూరగాయల ధరలు ఏవిధంగా ఉన్నాయని వ్యాపారస్థులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఎస్ కే బాబు, అన్నారెడ్డి కృష్ణారెడ్డి, జానకిరామి రెడ్డి, దొరైరాజ్, రాజా రెడ్డి, విఆర్ వాసు, విఎస్ బాలాజీ, ఆకేపాటి సుభాషిణి, బండ్ల లక్ష్మీపతి, బాలిశెట్టి కిషోర్, వినోద్ రాయల్, పొటుకూరి ఆనంద్, భాను పాల్గొన్నారు.



# 1వ తేదీ నుండి 30వ వరకు బాల కార్మికుల గుర్తింపునకు ప్రత్యేక తనిఖీ

**– కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బాల కార్మికులను గుర్తించి బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ మరియు విద్యా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ విద్యాశాఖ, తదితర శాఖలతో, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో బాల కార్మికుల గుర్తింపునకు తీసుకో వలసిన చర్యలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహణ, వారి రిహాబిలిటేషన్ అంశా లపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా సమీ క్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభు త్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1 నుండి 30వ తేదీ వరకు బాల కార్మికుల గుర్తింపు కొరకు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ లను నిర్వహిం చాలని ఆదేశించిందని, ఆ మేరకు కార్మిక శాఖ, విద్యా శాఖ తదితర అధికారుల టాస్క్ ఫోర్స్ బృందం మన జిల్లాలో జూన్ 1 నుండి 30వ తేదీ వరకు బాల కార్మికుల గుర్తింపు కొరకు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ అనేది సమాజంలో ఒక సామాజిక సమస్య అని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు కార్మిక శాఖ, విద్యాశాఖ, ఎస్ ఎస్ ఎ, స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆటోనగర్, ఇటుకల బట్టీలు, దుకాణాలు, హొటల్ లలో తదితర ప్రాంతాలలో బాల కార్మికులను స్పెషల్ స్క్వాడ్ లు తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, సదరు పిల్లలను విద్యాశాఖ ద్వారా వారి విద్యా స్థాయిని బట్టి సంబంధిత పాఠశాలలో, అవసరమైన వారికి బ్రిడ్జి ఎడ్యుకేషన్ అందిస్తూ వారికి వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు. అదేవిధంగా కార్మిక శాఖ సంబంధిత యజమానులపై బాల కార్మిక నిర్మూలన చట్టం తదితర చట్టాల మేరకు కేసులు నమోదు చేసి చట్ట కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక తనిఖీలో భాగంగా తనిఖీ బృంద సభ్యులు బాతుల పెంపకం దారులపై ప్రత్యేక దృష్టి సారించి బాల కార్మికులను గుర్తించి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిం దిగా సూచించారు. అనంతరం కార్మిక శాఖకు సంబంధించిన బాల కార్మిక నిషేధ చట్టం గోడపత్రికలను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఉప కార్మిక కమిషనర్ ఓంకార రావు, సహాయ కమిషనర్ చిన్నలాలప్ప, డీఈప్సీ శ్రీలత, డి ఎం హెచ్ ఓ బాలకృష్ణనాయక్, డిఈఓ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వసంత బాయి, సహాయ కార్మిక అధికారులు ప్రగతి ఎన్జీవో ప్రతినిధులు, పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను పరామర్శించిన ఔట్సోర్సింగ్ విభాగం

**చిత్తూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్:** ప్రమాదం నుండి బయటపడి విధులలో చేరిన చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్‌ని శుక్రవారం ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి రామమూర్తి ఆధ్వర్యంలో చిత్తూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి భగవంతుని దయవలన ప్రాణాపాయం నుండి బయటపడినందున శ్రీ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మీపై మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. నగర పాలక సంస్థలో నూతన ఒరవడి సృష్టించిన కమిషనర్ తమకంతా ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరపాలక సంస్థ పొరుగు సేవకుల సంఘం అధ్యక్షులు ఎం .శరవణ, గౌరవ సలహాదారులు పి. వెంకటేష్ యూనియన్ కోశాధికారి కే.ఆర్. శివప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం. హరికృష్ణ, యూనియన్ సభ్యులు కే.వీ. సునీల్ కుమార్, పి. దామోదరం, ఏ .సౌందర్ రాజన్, వి.భూపతి, పి చంద్రమోహన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.





# శ్రీవారి సేవలో ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం అభిషేక సేవలో కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఆకాశగంగ, పాపవినాశనం, సీఆర్వో ఆధునీకరణపై ఈఓ సమీక్ష

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమలలోని ఆకాశగంగ, పాపవినాశనం, సీఆర్వో అభివృద్ధి మరియు ఆధునీకరణ పై టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శు క్రవారం సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఈ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి సంబంధిత నిపుణులు తాము రూపొందించిన ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈవో మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాల పర్యావరణ మరియు ఆధ్యాత్మిక అభివృద్ధి రూప కల్పన చేయాలన్నారు. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పటిష్టమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా తిరుమలలోని కేంద్రీయ విచారణ కార్యాలయం (సీఆర్వో) ఆధునీకరణపై కూడా ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సీఆర్వో చుట్టు పక్కల ఉన్న ఖాళీ ప్రాంతాలను కూడా భక్తులకు సౌకర్యవంతంగా తీర్చి దిద్దేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశాల్లో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీఈ సత్యనారాయణ, అర్బన్ డెవలప్మెంట్ అండ్ డిజైనింగ్ నిపుణులు రాముడు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# జిల్లా అధికారుల చొరవతో తెరుచుకున్న రామిరెడ్డిపల్లి సచివాలయం



చంద్రగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని రామిరెడ్డిపల్లి పంచాయతీలోఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వాలనిసచివాలయానికికూటమి నాయకులుతాళం వేశారు.పై విషయమై జిల్లా అధికారులకు సచివాలయం సిబ్బంది సమాచారం ఇవ్వడంతోసచివాలయం సిబ్బందిపై దౌర్జన్యానికి "ప్రయత్నించినట్టు సమాచారం. పై విషయమైజిల్లా అధికారులు చొరవతోశుక్రవారం ఉదయంకూటమి నాయకులు తిరిగి సచివాలయతాళాలుతెరిచారు. పంచాయితీలోకూటమి నేతలు బరితెగింపుతో బెంబేలెత్తిపోతున్న పంచాయతీ అధికారులు.ఇక్కడ మేము ఉద్యోగం చేయలేం బాబోయ్ అంటూ ఉన్నతాధికారులకు మొరపెట్టుకుంటున్న ఉద్యోగులు.విషయం బయటకు పోకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ విషయం బయటకు తెలియడంతో భయపడుతున్న పంచాయతీ ప్రజలు.

# మొగిలీశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ మొగిలీశ్వరస్వామి దేవస్థానమునకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమం(పరకామణి) శుక్రవారం దేవదాయ శాఖ, చిత్తూరు డివిజన్, తనఖీదారులు సుమనప్రియ పర్యవేక్షణలో, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త విజయకుమార్, కార్యనిర్వహణాధికారి మునిరాజ ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 83 రోజులకుగాను దేవస్థానం హుండీల ద్వారా ఆదాయం వచ్చినదిరు. మొత్తం రు 3,69,355.00లు ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో భక్తులు మంజునాథ ధనంజయ నాయుడు.. మొగిలి పంచాయతీ అధ్యక్షులు, ప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మహానాడు విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకి ధన్యవాదాలు

**-టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**



**చిత్తూరుప్రతినిధి మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు ను విజయవంతం చేసిన తెలుగుదేశం కార్యకర్తలకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం నగరం లోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ మహానాడు ఇలాంటి మహోత్తర కార్యక్రమాన్ని నిర్వహించి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడంతో పాటు భవిష్యత్తులో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి వాటిని కార్యరూపం దాల్చడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. జూన్ 4వ తేదీన వైఎస్ఆర్సిపి నాయకులు వెన్నుపోటు దినోత్సవం పేరుతో కార్యక్రమానికి పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని, మహానాడు విజయవంతమైనటువంటి విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు చూసి బెంబేలెత్తిపోయి వెన్నుపోటు దినోత్సవం పేరుతో ప్రజల పైన యుద్ధం ప్రకటించారని, జగన్ అరాచక పాలన నుండి ప్రజలు విసిగి వేసారి పోయి, జగన్ యొక్క నిరంకుశ పాలన నుండి ఉక్కు కౌగిలి నుండి బయటపడి ప్రజల్ని జగన్ పార్టీనీ 100 అడుగులు గొయ్యి తీసి పాతేసిన రోజు జూన్ 4వ తేదీ అని జగన్ యొక్క విధానంలో మార్పు లేకుండా ప్రజల పైన యుద్ధం ప్రకటించడం దురదృష్టం, ఒకపక్క చంద్రబాబునాయుడు పరిపాలనలో ప్రజలు ఆనందంగా, సుభిక్షంగా, సంతోషంగా ఉంటే చూసి ఓర్చుకోలేక ప్రజల పైన జగన్మోహన్ రెడ్డి యుద్ధం ప్రకటించారని కూటమిపాలనలో ప్రజలకు అందిస్తున్న 4000, రూపాయల పెన్షన్ , వికలాంగులకు 6000, పూర్తిస్థాయి అంగవైకల్యం ఉన్నవారికి 15000, రూపాయలు పెన్షన్, ఉచిత ఇసుక ,అన్నా క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అదేవిధంగా తల్లికి వందనం జూన్ 12 నుండి అందించే కార్యక్రమం, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించే కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటే ఇక వైఎస్ఆర్సిపి పుట్టగతులు ఉండదని ప్రజల పైన యుద్ధం ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి.ఉన్న కొద్దిపాటి వైసిపి మూకలను కాపాడుకోవడం కోసం, తన తాడేపల్లి ప్యాలెస్ ఒక వంద మంది కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకొని, చంద్రబాబునాయుడు ని తిట్టడమే ఏజెండాగా పెట్టుకున్నారని, జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ పార్టీ పతనమైందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షుడు మెషాక్ పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూములకు త్వరలో మహర్దశ

## - సమస్యను పరిష్కరించి యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేస్తాం
## - తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి హామీ



**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** గత కొన్ని ఏళ్ల గా పరిష్కారానికి నోచుకోని శెట్టి పల్లె భూములకు మహర్దశ వస్తుందని తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం శెట్టిపల్లె భూములను ఆయన తుడా ఉపాధ్యక్షురాలు మౌర్య, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లుగా శెట్టిపల్లె భూముల సమస్య పరిష్కారం కాకుండా రైతులు, సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు గురయ్యారని తెలిపారు. ప్రజల సహకారముతో త్వరలో సమస్యను పరిష్కరించి యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు, కొనుగోలు చేసిన ప్రజలకు సైట్లు ఎక్కడ ఇవ్వాలని అంశంపై చర్చిస్తున్నామని చిన్నచిన్న సమస్యలు సర్దుకుని ప్రజలు సహకరించాలని కోరారు. ఇంత త్వరగా అభివృద్ధి చేశారా అని ప్రజలు ఆశ్చర్యపోయే విధంగా తుడా ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ తో పాటు తుడా సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, తాహాసిల్దార్ భాగ్యలక్ష్మి, తుడా అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అమర్‌ను కలిసిన డిసిసిబీ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని చిత్తూరు జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. డిసిసిబీ చైర్మన్ గా నియమితులు కావడంతో ఆయన సీఈవో సి.శంకర్ బాబుతో కలసి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో అమరనాథ రెడ్డిని కలసి ధన్యవాదాలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. త్వరలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సిబ్బంది. గంగిరెడ్డి,యువశేఖర్, హరిప్రసాద్, టీడీపీ పార్లమెంటరి యువత సెక్రటరీ డిల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు వెళ్లి తిరిగి వస్తూ టిడిపి కార్యకర్త మృతి

## - పరామర్శించిన మండల టిడిపి అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి





**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కడపలో చేపట్టిన మహానాడు కార్యక్ర మానికి వెళ్లి తిరిగి వస్తూ ఓ కార్యకర్త మృతి చెందాడు .సంఘటన స్థలానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వివరాల్లోకి వెళితే... చౌడేపల్లి మండలం గడ్డం వారి పల్లి పంచాయతీ బత్తలాపురం కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అయిన సతీష్ (45)పార్టీ కార్యక్రమాలలో చురుకుగా తిరిగేవాడు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ కడపలో చేపట్టిన మహానాడుకు ఈనెల 29న బస్సులో నాయకులు కార్యకర్తలు కలిసి బయలుదేరి వెళ్ళాడు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో సోమల, కందూరు మధ్యలో రాగానే సతీష్ కు ఛాతిలో నొప్పి కలిగింది వెంటనే కుప్ప కూలిపోయాడు. సహచరులు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు. మృతదేహాన్ని సొంత నివాసం బతలాపురం కు చేర్చారు. విషయం తెలుసుకున్న వెంటనే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి గ్రామానికి చేరుకున్నారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆదేశాల మేరకు మట్టి ఖర్చులకు మృతుడి కుటుంబానికి తక్షణ సాయంగా రూ 10వేలు అందించారు. మృతుడు సతీష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని టిడిపి ఇన్చార్జి చల్లాబాబు మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలు కుటుంబానికి హామీ ఇచ్చారు. అదేవిధంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి తండ్రి దివంగత నేత గువ్వల రామకృష్ణారెడ్డికి అత్యంత సన్నిహితుడైన అడవి గుర్రప్ప మృతి చెందడంతో ఆయన భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ 'షైన్స్'ని విడుదల చేసిన ఐటీసీ...

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ప్రముఖ  ఫుడ్ విభాగ ఉత్పత్తుల సంస్థ  ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్ ( వెన్న) కుకీని విడుదల చేసింది. ఇది బటర్ కుకీ ప్రియులకు ఆనందకరమైన కొత్త అనుభవాన్ని అందిస్తామనే వాగ్దానం చేస్తోంది. ఒక తల్లి తన బిడ్డలో ప్రతిభను బయటకు తీసుకువచ్చినట్లే, ఈ కరకరలాడే, వెన్నతో కూడిన కుకీని సున్నితమైన చక్కెర గ్లేజింగ్ ద్వారా ప్రత్యేకంగా తయారు చేశారు. ఇది కుకీ యొక్క మెరుపును సజీవంగా తెస్తుంది. దీని కోసం, మామ్స్ మ్యాజిక్ నదియా మొయిదుతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కొత్త టీవీసీ ని విడుదల చేసింది, ఇది దాని తాజా ఆవిష్కరణ గురించి వెల్లడిస్తుంది. మామ్స్ మ్యాజిక్ ఒక టీవీసీని విడుదల చేసింది, ఇది తన బిడ్డ ఎదుగుదలలో ఒక తల్లి యొక్క తిరుగులేని మద్దతు యొక్క సారాంశాన్ని అందంగా ఒడిసిపడుతుంది. ఈ చిత్రంలో, నదియా మొయిదు ఒక తల్లి పాత్రను పోషించారు. ఆమె క్రంచీ బటర్ కుకీపై సున్నితమైన చక్కెర గ్లేజింగ్‌ను వర్తింపజేయడం వల్ల దానిలోని మెరుపు ఎలా బయటపడుతుందో అందముగా తెలియజేస్తారు. అదేవిధంగా, చెన్నైలో చెస్ శిక్షణ పొందాలనే తన కుమార్తె కలను నెరవేర్చడానికి మద్దతు ఇవ్వడం , దానికోసం తమ మామగారిని సున్నితంగా ఒప్పించడం, తద్వారా ఆమె తన బిడ్డ సామర్థ్యాన్ని వెలికి తీసుకురావటానికి కృషి చేయటం దీనిలో కనిపిస్తుంది. తమ పిల్లలలోని ఉత్తమతను బయటకు తీసుకురావడానికి అదనపు కృషి చేసే తల్లులకు ఈ టీవీసీ ఒక నివాళి అని ఈ ఆవిష్కరణ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్  అలీ హారిస్ షేర్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వదు : ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి అధికారులకు సూచించారు. పలమనేరు పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ, మున్సిపల్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల అంశంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంటావూరు కాలనిలో గుర్తించిన ఇంటి స్థలాల అంశంపై వివరాలు అడిగి తెలుసుకుని త్వరలో అర్హులైన పేదలను గుర్తించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని తహసీల్దార్ ఇన్భనాథన్ ను ఆదేశించారు. ఇక పట్టణంలోని మదనపల్లి రోడ్డులో డివైడర్ ఏర్పాటుతో పాటు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరైన విద్యుత్ దీపాల ఏర్పాటు పై కమిషనర్ ఎన్.వి.రమణా రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ స్థంభాలతో పాటు మెటీరియల్ సిద్ధంగా ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నారని కమిషనర్ వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎన్.హెచ్ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి వెంటనే డివైడర్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్థంబాలు ఏర్పాటయ్యేలా మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక ఆర్టీసీ డిపో నుంచి మార్కెట్ కమిటీ వరకు ఇదే పనులు పెండింగ్ ఉన్నాయని అందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇక పలమనేరులో ఈ మధ్య కురిసిన వర్షాలకు భూగర్భ జలాలు పెరగడంతో తాగునీటి సమస్య తీరినట్టేనని కమిషనర్ ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు కేటీల్ ఫామ్ సమీపంలో ఏర్పాటు చేయదలచిన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పనులపై ఏ.ఎం.సి సెక్రటరీ వి. సంజీవ్ కుమార్ తో ఆయన సమావేశమై చర్చించారు. ఈ మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఏఎంసీ సెక్రెటరీ వి. సంజీవ్, కుమార్, ఎమ్మార్వో రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నైరుతి రుతుపవనాలు ముందుగా వస్తున్నందున విరివిగా వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్  ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్  వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలో నైరుతి రుతుపవనాలు వారం ముందుగానే ప్రవేశించిన నేపథ్యంలో విరివిగా వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయని జిల్లా యంత్రాంగం అప్రమత్తముగా ఉండాలని  జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులుతో  కలసి సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని శాఖల జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ  గత సంవత్సరాలలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఈసారి మరింత సమగ్రంగా, పటిష్టంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.  విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) ప్రకారం కార్యాచరణను రూపొందించుకొని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వాటి ఫోన్ నంబర్లను   టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని  తెలిపారు.  పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చెరువు, కాలువ గట్లను సమన్వయంతో ఉమ్మడిగా తనిఖీ చేసి, వాటి స్థితిగతులపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆరోగ్య శాఖ వారు అన్ని వైద్య ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది వైద్య అధికారులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు అప్రమత్తంగా ఉంటూ కావలసిన  వైద్య పరికరాలను మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్, అగ్నిమాపక శాఖ, జిల్లా ముఖ్య ప్రణాళిక  శాఖ, రెవెన్యూ గ్రామ పంచాయతీ  ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది వర్షాకాల నేపథ్యంలో నదీ పరివాహక గ్రామాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, కాజ్‌వేలు రోడ్లపైకి వరద నీరు వచ్చే ప్రాంతాల్లో వాహనాలకు ఆ సమయంలో అనుమతి ఇవ్వకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం రుతుపవనాలు రానున్న సందర్భంగా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని , జిల్లా ప్రజల రక్షణే తమ ముఖ్య బాధ్యతగా భావిస్తూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు రానున్న నేపద్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు, మండల స్థాయిలో  తహసీల్దార్ లు, ఎంపిడిఓ లు, గ్రామ స్థాయిలో  పంచాయతీ అధికారులు ఎలాంటి విపత్తులు జరగకుండా పూర్తి బాద్యత తీసుకోవాలన్నారు. వర్షా కాలంలో పాఠశాలలు ప్రారంభవుతున్న సందర్భంగా పాత బడిన  సంక్షేమ వసతి గృహాలలో వున్నా మరమ్మతులను అన్నిటిని పూర్తి చేసిన తరువాత  పిల్లలను అందులో ఉండేటట్లు చూడాలని సంక్షేమ వసతి గృహాల అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో ఆర్డిఓ లు, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట తిరుపతి, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, రాంమోహన్, తిరుపతి డిఎస్పి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్‌లు, డిపిఓ సుశీలా దేవి, జెడ్పీ డిప్యూటీ సీఈవో, డిఎంహెచ్ఓ, సీపీఓ, ఇరిగేషన్, హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు, ఎస్సీ బీసీ ఎస్టీ ఐసిడిఎస్ వెల్ఫేర్ అధికారులు, ఫైర్, మత్స్యశాఖ, తాసిల్దార్లు, ఎంపీడీవోలు,సంబందిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణపు పనులను వేగవంతం చేయాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం కోరారు. శుక్రవారం మండలంలోని పచ్చికాపలం హౌసింగ్ లే అవుట్‌లో నూతనంగా నిర్మించిన గృహప్రవేశపు వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ క్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ హౌసింగ్ లేఅవుట్ లలో వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను ఎంపీడీవో అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి భవాని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సింధుజ, సంక్షేమ, విద్యా సహాయకులు సుదర్శన్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** యోగా చేయడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉంటారన్నారు ,మానసిక ప్రశాంత సాధ్యం అని మాస్టర్ ట్రైనర్లు పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద యోగా శిక్షణా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం, నడక, చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఆయుర్వేదిక్ వైద్య అధికారి దీపిక, యోగా ట్రైనర్స్ రవి, మాండవ్య, గీత, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక వికాసానికి యోగా ఎంతో అవసరం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి మనిషికి శారీరక, మానసిక వికాసానికి యోగ ఎంతో అవసరమని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట మూడవరోజు యోగేంద్ర శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడివో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక భాగస్వామ్యం చేసుకొని ప్రతిరోజు పాటించాలని కోరారు. యోగా ద్వారా మానసిక ఉల్లాసం, ఒత్తిడి లాంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చునని సూచించారు. ప్రతి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది యోగేంద్ర నమోదు సర్వేని తొలి పూర్తిచేసి నివేదికలు పంపాలన్నారు. గ్రామస్థాయిలో యోగా పోటీలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మోహన్ కుమార్, యోగా శిక్షకులు త్రిలోక సుందరి, దాము, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి




**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న మామిడి రైతులకు పంట గిట్టుబాటు ధర కల్పించాలని శనివారం ఉదయం ఉదయం 9 గంటలకి కార్వేటి నగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేస్తున్నారు కావున ప్రతి ఒక రైతు రేపు విచ్చేసి రైతులు చేపడుతున్న ఈ ధర్నా కార్యక్రమాని విజయవంతం చేసి చేయాలని కోరి ప్రార్థిస్తున్నాము, కార్వేటి నగరం మండల మామిడి రైతులు.

## నేడు, జూన్ 2న పలు రైళ్లు రద్దు

**తడ, మేజర్‌న్యూస్:** సదరన్ రైల్వే పరిధిలో శనివారం, జూన్ 2వ తేదీన పలు రైళ్లు రద్దు చేస్తున్నట్లు చెన్నై డివిజనల్ సదరన్ రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, గుమ్మిడిపూడి ,కవర్ పేట రైల్వే స్టేషన్ల మధ్య ఇంజనీరింగ్ సిగ్నల్ వ్యవస్థ మాక్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ మేరకు రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. కొన్ని రైళ్లను మాత్రం చెన్నై, మీజూరుల మధ్య నడపనున్నట్లు తెలిపారు. రద్దయిన రైళ్ల వివరాలు చెన్నై నుండి సూళ్లూరుపేటకు వచ్చే ఈఎంయూ. సూళ్లూరుపేట - చెన్నై మెము ఈఎంయు. సూళ్లూరుపేట - నెల్లూరు (66037)మెము. నెల్లూరు-సూళ్లూరుపేట(66038) మెము. చెన్నై - గుమ్మిడిపూడి ఈఎంయు. గుమ్మిడిపూడి - చెన్నై ఈఎంయు.

## ఎమ్మెల్యేకు డీలర్ల సన్మానం



**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణలోని రేషన్ షాపు డీలర్లు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కలసి సన్మానించారు. ఎండియు, (మొబైల్ డిస్పెన్సరి యూనిట్) వాహనాలను తొలగించి రేషన్ సరుకుల పంపిణిని డీలర్లు చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యేను కలసి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం డీలర్లపై నమ్మకానికి అనుగుణంగా పారదర్శకంగా నిత్యావసరల పంపిణి చేపట్టాలని ఈ సందర్బంగా ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘ ప్రెసిడెంట్ నరేంద్ర కుమార్, ముని కృష్ణయ్య, సనాఉల్లా, జుబేర్, జిలాని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్‌లో గోవిందరాజస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జూన్ 02 నుంచి 10 వరకు శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు, బ్రహ్మోత్సవాలకు జూన్ 01వ తేదీ సాయంత్రం అంకురార్పణం, - జూన్ 20, జూన్ 27 తేదీలలో సాయంత్రం 06 గం.లకు శ్రీ ఆండాళ్ అమ్మవారు, శ్రీ పుండరీకవల్లి అమ్మవారి ఊరేగింపు - జూన్ 24న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. - మే 31 నుండి జూన్ 9వ తేదీ వరకు నమ్మాళ్వార్ ఉత్సవం జరుగును.

## తహశీల్దారుగా మునిరత్నం సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే కోనేట



**కెవిబిపురం, మేజర్‌న్యూస్:** కేవీబిపురం తహశీల్దారు మునిరత్నం సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అభినందించారు. శుక్రవారం తహశీల్దారు మునిరత్నం పదవీ విరమణను పురస్కరించుకొని ఎమ్మెల్యే కేవీబి పురం తహశీల్దారు కార్యాలయానికి చేరుకొని మునిరత్నం దంపతులను గజ మాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మునిరత్నం డిప్యూటీ తహశీల్దారు గా ఇంచార్జి తహశీల్దారు గా వివిధ హోదాలో పని చేసి మండలంలోని పేద ప్రజలకు మెరుగైన సేవలందించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిచ్చాటూరు ఎంఈఓకు ఎమ్మెల్యే ఘన సన్మానం : డాక్టరేట్ గ్రహీత, పిచ్చా టూరు ఎంఈఓ హేమ మాలిని ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఘనంగా సత్కరించారు. పిచ్చాటూరు ఎంఈఓ హేమ మాలిని అందించిన విద్య, సామాజిక సేవలకు మెచ్చి దేశ రాజధాని డిల్లి లో మహారాష్ట్ర మంత్రి ధర్మేదర్ చేతుల మీదుగా ఈ నెల 24న ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం పిచ్చా టూరు ఎంఈఓ కార్యాలయానికి చేరుకుని హేమ మాలిని గజ మాలతో ఘంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు డిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ కిట్ల పంపిణీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చదల గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపం నందు జనసేన నేత ఎన్ వి ఆర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డిఆధ్వర్యంలో శుక్రవారనియోజక వర్గంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు సభ్యత్వ కీట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో దేశ రాజకీయాలలో పవన్ కల్యాణ్ కీలకంగా వ్యవహరిస్తారని అలాంటి జనసేనా పార్టీ సభ్యత్వం తీసుకోవడం అదృష్టం గా భావించాలని, రాబోవు కాలంలో అందరం కలసి మరిన్ని సభ్యత్వాలు చేసుకుందామని తెలియజేశారు. ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యత్వాలు చేసిన పలువురిని ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేనా నాయకులు శివ కుమార్ రెడ్డి, జనసేన రూరల్ మండల అధ్యక్షులు విరూపాక్షి, గాజుల నరేష్, జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్, పాముల హరి, నరేంద్ర రెడ్డి, నారాయణ రెడ్డి, హరి నాయక్, బాలాజీ నాయక్, నాగభూషణం, చరణ, జావేద్, చంద్ర, సుబ్బు, హరి, నారాయణ, రఘు, ప్రసాద్, రామకృష్ణ, పెద్ద సంఖ్యలో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## బాల్య వివాహం నిర్మూలిద్దాం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని చింత గుంటూరు గ్రామంలో కిశోర వికాసం వేసవి శిక్షణ తరగతులు బొమ్మసముద్రం ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రశ్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిశోర వికాస బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలిద్దాం. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. 18 సంవత్సరాలు నిండకుండానే బాల్య వివాహాలు జరిపిస్తే చట్టపరమైన నేరమని తెలిపారు. రుతుస్రావం లైంగిక పరమైన సమస్యలను వివరించడం ఈ కిశోర వికాసం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. యుక్త వయసులో ఏర్పడే సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు ఆత్మరక్షణ ఎంతో అవసరమని ఆమె తెలిపారు. బాలికలకు సమాజంలో జరిగే అత్యాచారాల గురించి, వాటిని నివారణ చర్యలు వివరించాలన్నారు. బాలికలకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. శారీరక, మానసిక దృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, సంపూర్ణమైన ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. బలహీనమైన బాలికలను గ్రామాలలో గుర్తించి అంగన్వాడీ కేంద్రం ద్వారా శిక్షణ తరగతులు పౌష్టిక ఆహారాన్ని కల్పించాలన్నారు. ప్రభుత్వము బాలికలపై శ్రద్ధ వహిస్తున్న కార్యక్రమాలపైబాలికలకు అవగాహన కల్పించాలన్నారు.. బాల్య వివాహాలు జరిపిస్తే చట్ట నేరమని అలా జరిపించిన వారు తల్లిదండ్రులు శిక్షార్హులని ఆమె తెలిపారు. బాల్య వివాహాలు జరిపిస్తే జీవితంలో ఎన్నో నష్టాలను కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వాటిని బాలికల దశ నుండి అవగాహన కల్పించాలని ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కలయివాని, ఆశా వర్కర్ సుజిత, 104 స్టాఫ్ ప్రవీణ్, బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సత్యమేవ జయతే..న్యాయమే గెలిచింది

**- సస్పెన్షన్‌ను కొట్టేసిన హైకోర్టు**

**- దేవాలయంలాంటి విద్యాలయంపై కక్ష సాధింపులు తగవు**

**- హాకింగ్ స్కూల్ కరస్పాండెంట్ హఫీజ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** హాకింగ్ స్కూల్ లో 8,9,10 తరగతులు రద్దు సస్పెన్షన్ ను హైకోర్టు కొట్టి వేసినట్లు హాకింగ్ స్కూల్ కరెస్పాండెంట్ హఫీస్ తెలి పారు. శుక్రవారం హాకింగ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయ మే గెలిచిందనీ, గత శుక్రవారం స్టేట్ బోర్డుకి సంబంధించి హాకింగ్ పాఠశాలలో 8,9,10 తరగతులు రద్దు చేస్తున్నట్లు డీఈవో చేసిన సస్పె న్షన్‌ను సవాలు చేస్తూ హైకోర్టుకు వెళ్లినట్లు హఫీజ్ తెలిపారు. గురు వారం హైకోర్టు లంచ్ మోషన్‌లో తమ కేసును పరిశీలించి తరగతుల రద్దును క్యాన్సల్ చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చిందని ఆయన తెలిపారు. ఉత్తర్వులే కాకుండా ఎందుకు తరగతిలో రద్దు చేశారని హైకోర్టు ప్రశ్నించిందని.. దీనిపై సమాధానం ఇవ్వాలని డీఈవో, ఆర్ జే డి లను కోర్టు ఆదేశించినట్లు హఫీజ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏదైనా కక్షలు ఉంటే వ్యక్తిగతంగా చూడాలని దేవాలయం లాంటి విద్యాలయం పై కక్ష సాధింపులు తగదని వాపోయారు. వెయ్యి మంది విద్యార్థులు,120 మంది సిబ్బంది ఉన్న పాఠశాలను తరగతులు రద్దు పేరిట నష్టం చేయాలని చూస్తే మంచి పద్ధతి కాదన్నారు. విద్యార్థులు తల్లితండ్రులు ఆందోళనకు గురై మానసికంగా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని దయచేసి ఇక పై ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హఫీజ్ కోరారు.

**తల్లితండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దు :** కుప్పం హాకింగ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులు ఎలాంటి ఆందోళన చెందవద్దనీ తమకు సిబిఎస్ సి అనుమతులు ఉన్నాయని.. తరగతులు రద్దు ఎలాంటి పక్షంలోనూ జరగదని యధావిధిగా ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగుతుందని హఫీజ్ వివరించారు. పుకార్లు వదంతులు వస్తే.. నేరుగా తననే సంప్రదించాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు. ఇది తన నంబర్ అని హాకింగ్ స్కూల్ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఏదైనా అనుమానం వస్తే నేరుగా తనను ఈ నెంబర్ కు 9676941786 సంప్రదించాలని ఆయన కోరారు.



## వ్యక్తి అరెస్ట్.. గంజాయి స్వాధీనం

**గుడిపాల మేజర్‌న్యూస్:** రాబడిన సమాచారం మేరకు గుడిపాల ఎస్సై రామ్మోహన్, తహసిల్దార్ జయంతి తమ సిబ్బందితో ఆంధ్ర, తమిళనాడు సరిహద్దు ప్రాంతమైన గొల్లమడుగు చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించడం జరిగింది. తనిఖీలో భాగంగా ఓ వ్యక్తి బ్యాగులో గంజాయి ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. ఒరిస్సా రాష్ట్రంలో బాడ్ ఆర్క్ జిల్లాకు చెందిన అశోక్ దాస్ వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అశోక్ దాసును విచారించగా, తను గాజులపల్లి లోనే సాంబ గ్రానైట్ ఫ్యాక్టరీలో సుమారు ఆరు నెలల నుండి దినసరి కూలీగా పని చేస్తున్నానని తెలిపాడు. ఇతను తన స్వగ్రామునికి వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు తమ జిల్లా బాడ్ డాగ్ జిల్లా నుండి ఒక కేజీ గంజాయిని 3000 రూపాయలు కొని ఇక్కడ ఒక కేజీ రూ.20 వేల నుండి 30 వేల రూపాయలు అమ్ముకుంటానని తెలిపాడు. ఇతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమా సాయి, మంజునాథ్, జ్యోతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దేవుని గడప కడపలో 3 రోజులుపాటు జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగకు వచ్చి విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు. సీఎం అయ చంద్రబాబు నాయుడుపై నమ్మకం, మంత్రి నారా లోకేష్‌పై ఉన్న విశ్వాసంతో ప్రతి ఒక్కరూ మహానాడుకు వచ్చి, విజయవంతం చేసిన మహానాడు కమిటీ సభ్యులకు, కృతజ్ఞతలు తెలుపుతూ , పార్టీ ఏ బాధ్యత అప్పగించిన ఎల్లవేళల తెలుగుదేశం పార్టీ సేవకుడిగా ముందుంటానని, చంద్రగిరి నియోజకవర్గం నుంచి మహానాడు పండుగకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అని నాని తెలిపారు.



## మండలంలో తహసిల్దార్ సుడిగాలి పర్యటన



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలంలో మండల తహసిల్దార్ హనుమంతు సుడిగాలి పర్యటన చేశారు. మండలంలో గల చౌక దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కార్డుదారులకు చౌక దుకాణం వద్ద సౌకర్యాలు పరిశుభ్రత బోర్డులు రికార్డులు వంటివి పరిశీలించారు. ప్రతి చౌకదుకాణదారుడు సకాలంలో తూకాలలో మోసాలు లేకుండా కార్డుదారులకు సరుకులు అందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. అనంతరం పరికిదొనలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌక దుకాణదారులు పరికిదోన గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**బంగారుపాలెం మేజర్‌న్యూస్ :** బంగారుపాలెంలో ఈ నెల 23తేదీ తెల్లవారుజామున మొగిలి ఘాటులో గుర్తు తెలియని వ్యక్తి(60)ని గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 28వ తేదీ మృతిచెందాడు. మొగిలి వారి పల్లి వీఆర్ఓ పి. భవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇతని ఆచూకి తెలిసినవారు మండల ఎస్ఐ శ్రీనివాసులు సెల్ నెంబర్ 9440796736కు సచామాచారం ఇవ్వాలాని పోలీసులు తెలిపారు.





## గుండెపోటుతో వ్యవసాయ కూలీ మృతి

చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్: గుండెపోటుతో వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. పంచాయతీ కేంద్రం ఆమిని గుంట గ్రామానికి చెందిన మురళి 48 వ్యవసాయ కూలీల జీవిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయాన్నే ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు మదనపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లేలోపే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పోషకుడు మరణించడంతో వీధిన పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత : డీఎస్పీ

నాయుడుపేట,మేజర్ న్యూస్ : నేటి యాంత్రిక యుగంలో యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని జడ్పీ క్రీడ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నా రన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ జీవన కార్యక్రమాల్లో యోగాను కూడా ఒక భాగం చేసుకోవాలని సూచించారు.యోగాతో మానసిక ఉపశమనం లభిస్తుందన్నారు. ప్రజలు, యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని డీఎస్పీ చెంచు బాబు పిలుపునిచ్చారు. అనంతరం డీఎస్పీ చెంచు బాబు, నాయుడుపేట అర్బన్ సీఐ బాబి రూరల్ సీఐ సంగమేశ్వర రావు, ఎస్సైలు ఆదిలక్ష్మి, ఓజిలి ఎస్సై కె.స్వప్న,పోలీసు అధికారులు, సిబ్బందితో కలసి యోగాసనాలు వేశారు.



## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు తప్పనిసరి




**పలమనేరు, మేజర్‌న్యూస్:** సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ పలమనేరు సబ్ డివిజన్ సమావేశం షరీఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ హెచ్ 64,(ఏఐటీయూసీ అనుబంధం) డిస్కమ్ ప్రధాన కార్యదర్శి ఆరవ జయమణి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు లు మాట్లాడుతూ... విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయం మన్నారు కొంతమంది కార్మికులకు ప్రావిడెంట్ పండ్ పి.ఫ్. అమలు చేయడం లేదని వాపోయారు. సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం సందర్భంగా పలమనేరు సబ్ డివిజన్ లో 3045 యూనియన్ నుండి ఏఐటీయూసీలో చేరినందుకు కార్మికులకు డిస్కమ్ ప్రధాన కార్యదర్శి ఆరవ జయమణి అభినందనలు తెలిపారు. ఏఐటీయూసీ సంఘం పై నమ్మకం ఉంచి చేరినందుకు కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యల పైన నిరంతరం రాజులేని పోరాటాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పలమనేరు ఏఐటీయూసీ నాయకులు సి.చెన్నకేశవులు, బుర్ర మంజునాథ్ బాబు, పుంగనూరు ఏఐటీయూసీ నాయకులు పి.వెంకటరమణారెడ్డి, కే.రామ్మూర్తి పాల్గొని ప్రసంగిస్తూ....విద్యుత్ శాఖలో షిఫ్ట్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, మీరు చేస్తున్న న్యాయ పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో షరీఫ్, కార్తికేయన్,రవీంద్ర,వినాయక,హరి, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అహల్యాబాయి హెూల్కర్ జయంతి



**గుడిపాల, మేజర్ న్యూస్:** మరాఠా రాణి పుణ్యమూర్తి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని వెప్పాల మాను చేను గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ అహల్యబాయి 1766 కాలంలో ఇండోర్ రాజ్యంలో ప్రజా రంజకమైన పాలన సాగించింది. మహిళాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేసింది. పాడి పరిశ్రమ, వస్త్ర పరిశ్రమను ప్రోత్సహిస్తూ మహిళలకు ఉపాధి కల్పించింది. ఆధ్యాత్మిక కార్యాల ద్వారా దేశ విదేశాలలో భారతదేశం యొక్క ఖ్యాతిని పెంపొందించింది. ఆమె పాలనలో బద్రీనాథ్ కేదార్నాథ్ సోమనాథ్ పూరి రామేశ్వరం లాంటి దేవాలయాలతో పాటు 9527 దేవాలయాలను నిర్మించింది. 36 అనాథ శరణాలయాలను ఏర్పాటు చేసింది. ప్రజల్లో అద్భుతమైన పనిచేసే దేశభక్తిని కూడా రెగలించింది. అహల్యాబాయ్ పరిపాలన అనగానే అనేక దేవాలయాలు, మఠాలు ,నదీఘాట్లు, బావులు తాగునీటి సౌకర్యాలు ప్రయాణికులకు వసతి ఆహార ధార్మిక సంస్థలు, తీర్థయాత్రలు గుర్తుకు వస్తాయి ఆమె పాలన నిస్వార్థంగా ఉండి, బలమైన న్యాయ వ్యవస్థ కలిగి, సామాజిక సంస్కరణలతో కొనసాగింది. మహిళల పట్ల గౌరవంతో, రైతులలో సంతృప్తితో, పారిశ్రామిక అభివృద్ధితో జరిగిన ఆమె పాలనను గుర్తుకు తెచ్చుకుంటూ నేడు వారి 300 జయంతి కార్యక్రమాన్ని వెప్పాలమానుచేను గ్రామంలో 100 మంది మహిళల మధ్య జరుపుకొని, ఓం శక్తి ఆలయంలో హారతిని వెలిగించి అహల్య బాయి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, సోమనాథ్ గౌడ్, బ్రహ్మానంద రెడ్డి, రామభద్ర, శోభన్ బాబు, రెడ్డి మస్తాన్, చంద్రన్, సుభాష్ గోపి, దేవరాజ్, శేఖర్ టిడిపి నాయకులు షణ్ముఖం యాదవ్, బాల యాదవ్, మునస్వామి, మహిళా ప్రతినిధులు జ్యోతి, మంజుల, పార్వతి, గీత తదితరులు పాల్గొన్నారు.

## భార్యను చంపిన భర్త అరెస్టు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కట్టు కున్న మొగుడే కాలయముడయ్యాడు. తనను అను మానిస్తోందని భర్త కాలయముడై భార్యను అతి కిరాకర్తకంగా చంపాడు. వివాహేతర సంబంధం కలిగి ఉన్నానని అనుమానిస్తూ తరచూ వివాదానికి దిగుతుందన్న కోపంతో భర్త మానికల శ్రీనివాసులు కట్టుకున్న భార్య గంధళ్ల కృష్ణవేణితో వివాదానికి దిగి బండరాయితో కొట్టి చంపినట్ల అర్బన్ సీఐ బాబి తెలిపారు. శుక్రవారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ మీడియాతో మాట్లాడుతూ నిందితుడు మానికల శ్రీనివాసులు తన భర్య కృష్ణవేణితో కలిసి ఆయా ప్రాంతాల్లో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో గత రెండేళ్లుగా మండల పరిధిలోని కాలవగట్టు సమీపంలోని పులికాలువ వద్ద గుడిసె ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో శ్రీనివాసులకు మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని తరచూ కృష్ణవేణి వివాదానికి దిగుతుందని, ఈ క్రమంలో గత నెల 17వ తేదీన భార్య భర్తలు ఇద్దరు మద్యం తాగి ఉన్న క్రమంలో వివాహేతర సంబంధం విషయమై ఇద్దరి మధ్య వివాదం ఏర్పడడంతో శ్రీనివాసులు కృష్ణవేణిని బండరాయితో ముఖంపై కొట్టి చంపేసి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న క్రమంలో పట్టణంలోని మల్లాం కూడలి వద్ద శ్రీనివాసులు తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. హత్య కేసును ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన ఎస్ఐ ఆదిలక్ష్మి, కానిస్టేబుళ్లు దయాకర్, పోలయ్య, హెూంగార్డ్ వెంకటేశ్వర్లను సిఐ అభినందించారు.

## లబ్ధిదారులకు నిత్యావసరాలు సక్రమంగా పంపిణీ చేయాలి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** చౌక దుకాణాల ద్వారా జూన్ 1వ తేదీ నుంచి సంబంధిత డీలర్లే రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఇన్చార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేష్ పేర్కొన్నారు. తశుక్రవారం స్థానిక తహసిల్దార్ రాజశేఖర్ ఆదేశాల మేరకు రెవెన్యూ కార్యాలయంలో ఆయన రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ఇన్నాళ్లు అమలులో ఉన్న రేషన్ సరుకుల డోర్ డెలివరీని ప్రభుత్వం రద్దు చేస పాత విధానాన్ని మళ్లీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగానే జూన్ ఒకటవ తేదీ నుంచి చౌక దుకాణాల ద్వారా పండుగ వాతావరణం ఉట్టిపడేలా రేషన్ సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ డీలర్లు అందుబాటులో ఉండి రేషన్ సరుకులను లబ్ధిదారులందరికీ సక్రమంగా అందేలా చూడాలన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12:00 వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు తప్పనిసరిగా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించాలన్నారు. అనంతరం తూనికలు కొలతల అధికారి గణేష్ పాత్రో బృందం డీలర్లకు సంబంధించిన వేయింగ్ మిషన్లను తనిఖీ చేసి సీలు వేయడం జరిగింది. ఈ సమావేశంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు సునీల్ జైన్, చంద్రారెడ్డి,రవి,రఘునాథ రెడ్డి, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరం

**ఏపీ డీజీపీ హరిష్ కుమార్ గుప్తా**

**తిరుమలలో భద్రతపై రాష్ట్ర డీజీపీ, టీటీడీ ఈఓ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం**



**తిరుమల, మేజర్‌న్యూస్:** దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తిరుమలలో భద్రతను ఏ విధంగా మరింత బలోపేతం చేయాలన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా, టీటీడీ ఈఓ శ్యామలరావు సమక్షంలో శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నతస్థాయి భద్రత సమావేశం జరిగింది. ఈ సమావేశం ప్రారంభంలో ముందుగా తిరుపతి ఎస్పీ, టీటీడీ ఇన్‌ఛార్జ్ సీవీఎస్వో హర్షవర్ధన్ రాజు భద్రతా అంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. డీజీపీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హెూంగార్డు, సివిల్ పోలీసు, టీటీడీ సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలని సూచించారు. అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా ఆయన చర్చించారు. అనంతరం టీటీడీ ఈఓ జె.శ్యామలరావు మాట్లాడుతూ భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయ పడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతా సమీక్ష నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ సుధాకర్ రెడ్డి, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ మహేష్ చంద్ర లడ్డా, అనంతపురం రేంజ్ డీఐజీ డా.శేముషి, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, అలాగే వివిధ భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు. టీటీడీ అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ నిఘా, భద్రత అధికారులు, వివిధ విభాగాల టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ

**జూన్ నెలకు సంబంధించిన 2,60,379 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు 117.4 కోట్ల రూపాయలు పంపిణీకి సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జూన్ నెలకు సంబంధించిన 2,60,379 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు 117.4 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు జూన్ 01 వ తేదీ ఆదివారం అయినందున ఒకరోజు ముందుగా మే 31న (నేడే) లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం అని జిల్లా డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు మే 31 వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో సూచిస్తూ జూన్ మాసం పెన్షన్లను మే 31వ తారీఖున పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని మే 30 నాడే సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీలో ఉంచుకొన్న మొత్తాన్ని, మే 31 వ తారీఖున సిబ్బంది అందరూ ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయుట కొరకు వారి పంపిణి ప్రదేశాలకి చేరుకొని ఉదయం 6.30 గం లకు యాప్ ఓపెన్ అయ్యాక పింఛను దారులకు పింఛన్లు పంపిణి చేపట్టాలని సూచించారు. మే 31 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ పింఛనుదారు ఇంటి నుండి ఖచ్చితంగా 300 మీటర్ల పరిది దాటితే పని చేయదని, పింఛనుదారుల ఇంటి వద్దనే పింఛను ఇవ్వాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరకపోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయవలయునని తెలియచేసారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌరవంగా చిరునవ్వు తో పింఛను పంపిణీ చేయవలయునని ఆదేశించారు. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు వారి యొక్క చరవాణికి సందేశం పంపబడుతుంది. వీరికి 2వ తేదీ మధ్యాహ్నం 2 గం.ల నుండి 5గం.ల వరకు గ్రామ/వార్డు సచివాలయంలో సంబంధిత పించను మొత్తాన్ని తప్పని సరిగా పంపిణి చేయాలని తెలిపారు. పెన్షన్ల పంపిణీ మే31న అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ మునిసిపల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల మొదటి తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి పంపిణీ ప్రదేశానికి ఉదయం 6.30 గం.ల లోగా చేరుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి పెన్షన్ పంపిణి చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని మరియు ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయవలెనని తెలియజేశారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో క్రమశిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియ చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్ దారులకు అందరికీ విధానంపై వ్యక్తిగతంగా తెలియచేయాలన్నారు. వితంతు పించన్లకు సంబంధించిన జాబితాలో అర్హులవి ఎవరిదైనా తమ పేరు రానిచో సంబందిత మండల/మునిసిపల్ కార్యాలయాల్లో తగిన ధ్రువపత్రాలు సమర్పించవలెను. వీటిని ధ్రువీకరించి ఎంపిడిఓ/మునిసిపల్ కమిషనర్ లేఖ ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు పంపిన యెడల సెర్ప్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని తిరుపతి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకు అవగాహనే ఏకైక మార్గం



(మొదటిపేజీ తరువాయి)

తనిఖీ చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ వినియోగం, రవాణాపై నిఘాను పెంచి, అరికట్టేందుకు మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు చేసేందుకు ఏర్పాటు చేసిన 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లకు సైతం మాదక ద్రవ్యాలు,గంజాయిపై అవగాహన కల్పించి, దానిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులతో పాటుగా వివిధ వర్గాల వారికి విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో డ్రగ్స్ పూర్తిస్థాయిలో అరికట్టడం సాధ్యమవుతుందని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను అరికట్టడానికి తీసుకున్న చర్యలను వివరించారు. జిల్లాలో ఎక్కడా గంజాయి, మాదక ద్రావ్యాలను రవాణా జరగకుండా చర్యలు చేపడుతున్నా మని తెలిపారు. దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలను తీసుకుంటామని చెప్పారు. మాదక ద్రవ్యాల సరఫరా చేసే వారిని గుర్తించి అరెస్టు చేస్తామని,వారి ఆస్తులను కూడా జప్తు చేస్తున్నామని తెలిపారు. గంజాయి రవాణా హాట్‌స్పాట్లను గుర్తించి, వాటిపై నిఘా ఉంచుతామని తెలిపారు. జిల్లాలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి, వాహనాల తనిఖీని ముమ్మరం చేస్తామని చెప్పారు. డాగ్ స్క్వాడ్‌లను కూడా వినియోగిస్తామని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమం ద్వారా విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. కళాశాలల్లో ఈగల్ టీమ్‌లు, డ్రాప్ బాక్సులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మత్తుపదార్థాల వినియోగాన్ని మాన్పించేందుకు జిల్లాలో డీ అడిక్షన్ సెంటర్‌ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతోనే పూర్తిస్థాయిలో డ్రగ్స్‌ను అరికట్టవచ్చునని ఎస్‌పి తెలిపారు. అనంతరం మాదక ద్రావ్యాల నిషేధం పై పోస్టర్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి, డిఆర్‌ఓ, ఆర్‌డిఓలు విడుదల చేసారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, ఆర్డిఓలు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ బాలకృష్ణ నాయక్, డీఈఓ కుమార్, ఆర్‌టిఓ మురళీ మెహన్, డీసీహెచ్‌ఎస్ ఆనందమూర్తి, ఆర్టిసి ట్రాఫిక్ మేనేజర్ రామచంద్ర నాయుడు, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటిండెంట్ వాసుదేవ చౌదరి, రుయా హాస్పిటల్ సూపరింటిండెంట్. డా రాధా, డ్రగ్స్ అధికారి, సంబంధిత జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అక్రమ గంజాయి వ్యాపారం చేస్తూ పట్టుబడిన రాజేంద్ర (34) మోహన్ (48) కుపేంద్ర (28) కిషోర్ కుమార్ (24) అను వ్యక్తులు గంగవరం మండలంలోని జె.కొత్తపల్లి గ్రామానికి చెందిన వారు, సాంబార్ పూర్ గ్రామానికి చెందిన వారిని పలమనేరు పోలీసులు అరెస్టు చేశారు.



పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్ కథనం మేరకు గంటవూరు ఫ్లై ఓవర్ వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి వ్యాపారం చేస్తున్నారని సమాచారం రావడంతో పలమనేరు అర్బన్ సిఐ నరసింహారాజు, ఎస్సై స్వర్ణ తేజ, పోలీస్ సిబ్బంది వారిని పట్టుకుని, వారి వద్ద నుండి సుమారు నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను విచారించగా వాళ్లు విశాఖపట్నం చింతలపల్లి గ్రామంలోని సంగ్ లోయ వద్ద గంజాయిని కొనుగోలు చేసి పలమనేరులో విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని డిఎస్పి తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 40 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా గంజాయి, లాటరీ టికెట్లు, కర్ణాటక మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| ( బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

## ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి సాయి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెన్నుపోటు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందారని వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి తెలియజేశారు. శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ చెంచుబాబును వైసీపీ నాయకులు కలిసి జూన్ 4న చేపట్టబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం, శాంతియుత ర్యాలీకి పర్మిషన్ ఇవ్వాలని వినతిపత్రం అందించి కోరారు. అనంతరం కార్యాలయం బయట మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అవుతున్నా హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో జూన్ 4న వెన్నుపోటు దినం పేరుతో నిరసనల కార్యక్రమాలు చేపట్టాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నాయుడుపేటలో సూళ్లూరు పేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సారధ్యంలో పాత బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి శాంతియుతంగా ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, పాదర్తి హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్లు పాలేటి నాగార్జున, అశోక్ కుమార్, దారా రవి, షబ్బీర్, నాయకులు షేక్ ఖాదర్ భాష, పేర్నాటి రాహుల్, అనపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి దేవి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయమే అమ్మవారికి, అభయాంజనేయ స్వామికి, నాగభైరవ స్వామికి పంచామృతాభిషేకం విశేషంగా జరిగింది. అనంతరం పుంగనూరు మదనపల్లి చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఉభయ దారులు బాలాజీ రావు అనసూయమ్మలు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## మొదటి భార్యకు మోసం చేసి రెండో పెళ్లి చేసుకున్న భర్తకు సంవత్సరం రోజులు జైలు శిక్ష

- వెయ్యి రూపాయలు జరిమానా




**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** బంగారుపాలెంలోని తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్ జిల్లా, డిచ్‌పల్లి గ్రామం. ఈమె తన కుటుంబ సమస్యల వల్ల చిత్తూరు జిల్లా, తవణంపల్లి మండలం, వడ్డిపల్లి గ్రామంలో నివాసముంటున్నది. ఈమె బంగారుపాలెం మండలం.సద కుప్పం గ్రామానికి చెందిన పి. హేమంత్ కుమార్ వయస్సు 28 సంవత్సరాలు పి. సుబ్రహ్మణ్యం మన అతనిని వివాహం చేసుకొని నాలుగు సంవత్సరాలు కాపురం చేసినది. తర్వాత పి. హేమంత్ కుమార్ తన భార్య విజయ కు తెలియకుండా మరో పెళ్లి చేసుకుని వెళ్లిపోయినాడు అందు విషయంగా పి. విజయ 29.8. 2020 సంవత్సరంలో బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయినది. ఈ కేసు ఈ దినం చిత్తూరు PJCJ Cum JFCM కోర్టు విచారణ లో హేమంత్ కుమార్‌కి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయలు జరిమానా జడ్జ్ డి ఉమాదేవి విధించడమైనది. అలాగే ఈ కేసులో సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచిన కోర్టు హెడ్ కానిస్టేబుల్ సాప్రమాజ్‌ని బంగారుపాళ్యం ఇన్స్పెక్టర్ కత్తి.శ్రీనివాసులు అభినందించడమైనది.

## శ్రీ బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోక క్షేమం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాని అర్చకులు వేద పండితులు వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి విశిష్ట అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహణ అధికారి ఉప కమిషనర్ జె ఏకాంబరం ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సుల కోసం వచ్చే భక్తులకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతి వారము అమ్మవారిచే కోరికలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు.ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు విరాళాలు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవనంలో సంప్రదించవచ్చు అని ఇచ్చిన విరాళాలకు తగిన రసీదు పొందాలని ఈవో మరియు ఉప కమిషనర్ ఏకాంబరం తెలియజేశారు. అదేవిధంగా ఈరోజు మే 30వ తేదీ నుంచి పూర్వం తీర్థం బాటిల్లో అందిస్తున్న ప్రదేశం అంటే అమ్మవారి మూలస్థానం ఎదురుగుండా ఉండేది కొన్ని అనువారే కారణాలవల్ల మార్చినారు. ఇప్పుడు యధావిధిగా అమ్మవారి మూలస్థానం ఎదురుగుండా కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక బాటిల్ ధర 20 రూపాయలు చెల్లించి తగిన టోకెన్ తీసుకొని బాటిల్ తీసుకునే వెసులుబాటులో భక్తులకు ఏర్పాటు చేశామని దీనికి భక్తులు సహకరించవలసిందిగా ఈవో మరియు ఉప కమిషనర్ జె ఏకాంబరం ఓ ప్రకటనలో మీడియా ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అన్నదానానికి వచ్చిన భక్తులకు ఏవో ఏకాంబరం గారు దగ్గర ఉండి భక్తులకు ఏర్పాట్లు చేయడం జరిగింది.

## రాయితీపై జనుము, జీలుగు విత్తనాలు పంపిణీ

**సత్యవేడు, మేజర్ న్యూస్:** రాయతీ ధరలపై జనుము,జీలుగా విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు పరమశివం సంయుక్తంగా జనుము జీలుగా విత్తనాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభాల బాటలోకి తీసుకురావడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్టు గుర్తు



చేశారు.ఇందులో భాగంగానే ఇటీవల పాడి రైతులకు పశువుల షెడ్డు నిర్మాణాలకు నిధులను మంజూరు చేసిందన్నారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం భూసారాన్ని పెంచడానికి 50 శాతం సబ్సిడీపై పచ్చ రొట్టె విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఏవో మురళీ మాట్లాడుతూ మండలానికి జనుము 90 క్వింటాళు ,,జీలుగ 95 క్వింటాళ్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు.ఒక ఎకరాకు జీలుగు విత్తనాలు 10 కిలోలు అవసరం కాగా 50 శాతం సబ్సిడీ పోను రైతులు 615 రూపాయలు చెల్లించాలన్నారు.అలాగే జనుము 16 కిలోలు అవసరం కాగా 10 కిలోల జనుము 50 శాతం సబ్సిడీ పోను 545 రూపాయలను చెల్లించాలని ఆయన వివరించారు.ఈ విత్తనాలు విత్తిన 45 రోజుల తర్వాత భూమిలో కలియ దున్నితే భూసారం పెరుగుతుందన్నారు.అందువల్ల రైతులందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు శశిమోహన్ నాయుడు, షణ్ముగం,గుర్రప్ప,వ్యవసాయ శాఖ ఏవో మురళి, సిబ్బంది పూర్ణ, స్వర్ణ,మదన్మోహన్, మురళి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ సేవలు మరువలేనివి

: శేఖర్ దంపతులను ఘనంగా సత్కరించిన మాజీ ఎమ్మెల్సీలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ చేసిన సేవలు అభినందనీయమని మాజీ అడిషనల్ డైరెక్టర్ రెడ్డి ప్రకాష్ అన్నారు. శుక్రవారం డైట్ కళాశాలలో ఏర్పాటుచేసిన శేఖర్ పదవి విరమణ సన్మాన సభకు మాజీ పుత్తూరు డివై ఈవో ప్రభాకర్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గత 32 సంవత్సరాలుగా వృత్తిలో అంకితభావంతో శేఖర్ పనిచేశారన్నారు. డైట్ లో అధ్యాపకులుగా పుత్తూరు డివై ఈవో గా డిప్యూటీ డైరెక్టర్ గా, ఉమ్మడి చిత్తూరు జిల్లా డీఈవోగా , తిరుపతి జిల్లా మొదటి అండ్ డీఈవోగా ప్రస్తుతం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ విశిష్ట సేవలు అందించి అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా డీఈఓ సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 23 జిల్లాల్లో శేఖర్ దగ్గర చదువుకున్న చాత్రపాధ్యాయులు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఇతర దేశాలలో కూడా ఉపాధ్యాయులుగా స్థిరపడిన వారు ఉన్నారని తెలిపారు. డాక్టర్ గీతా నాథ్ మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయులంటే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. మాజీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ డాక్టర్ శేఖర్ చేసిన సేవలు ప్రశంసనీయమని కార్వేటినగరం డైట్ అంటే ఉపాధ్యాయులకు పుట్టినిల్లు అన్నారు. అలాగే శేఖర్ దంపతులను అధ్యాపకుల బృందం శాలువాలు కమిటీ ఘనంగా సన్మానించారు. తిరుపతి డివైఈవో బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎండంపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎస్టియు రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, యుటిఎఫ్ నాయకులు ముత్యాల రెడ్డి ఎస్ ఎస్ నాయుడు వేణుగోపాల్ పి ఆర్ టి యు బాలాజీ గురుమూర్తి, ఆపాస్ గిరి ప్రసాద్ ఎంఈఓ లు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ సతీష్ బాలసుబ్రమణ్యం మాజీ ఎంఈఓ లు యుగంధర్ రెడ్డి కేశవులు గాజుల నిర్మల డాక్టర్ కోటేశ్వర్ శంకరయ్య బాబు కిషోర్ కుమారి హెచ్ఎంలు ఎంఈఓ లు ఉపాధ్యాయులు తిరుపతి చిత్తూరు జిల్లా నుండి ఆధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మానించారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో రెడ్డివారి గురువారెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** కడపలో జరిగిన మూడు రోజులు మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో వేదిక మీద ఉండి పార్టీ సమస్థాగత ఎన్నికలల్లో జాతీయ అధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## శభాష్ శంకర్ .. నారా చంద్రబాబు నాయుడు



**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ యాదవ్ ముఖ్యమంత్రినీ కలవడం జరిగింది.... ముఖ్యమంత్రి శభాష్ శంకర్ అని కొనియాడారు. తిరుపతి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీని మరింతబలోపేతం చేయాలని చెప్పారు. యువత కూడా రాజకీయాల్లో రాణించాలని కోరారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రభుత్వ పరిపాలనా కార్యక్రమాలకు తగిన తోడ్పాటుగా వ్యవహరిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పడం నాకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తపరిచారు.

## శ్రీకాళహస్తి పాత్రికేయునికి పట్టణ ప్రముఖులు నివాళులు

– శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: తొట్టంబేడు మండలం వార్త పత్రిక పాత్రికేయుడు మెహర్ కుమార్ ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతదేహానికి శ్రీకాళహస్తి పట్టణ ప్రముఖులు బిజెపి నేత కోల ఆనంద్. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ. పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పాత్రికేయ కుటుంబానికి కుటుంబానికి 25 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, నాయకులు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

### -మానిటరింగ్ కమిటీ లో అశోక్ డిమాండ్

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం ఎం ఆర్ ఓ రాము ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు అశోక్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ భూములు చెరువులు దురాక్రమణకు గురవుతున్నయని పదే పదే అధికారులకు విన్నవించిన చర్యలు మాత్రం శూన్యం అని ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఇప్పటికైనా స్పందించి చెరువులను కాపాడాలి అని అశోక్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీల మాధురి మున్సిపల్ కమిషనర్ మధు సూధన్ రెడ్డి సి ఐ సుబ్బరాయుడు వైద్యాధికారి హరగోపాల్ ఎంఈఓ రెడ్డప్ప ఎ పి ఎం శివకుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కడపలో వెల్లువెత్తిన పసుపు చైతన్యం

### – శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజవర్గం నుండి కడప లో జరిగిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిమంది తరలి రావడం శుభపరిణామం అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులును ప్రతి ఒక్కరిని పలకరించి ఆప్యాయతలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవుని గడపగా చెప్పుకునే కడప నగర శివార్లలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడును చారిత్రాత్మకం చేసే దిశగా మూడవ రోజు లక్షలు మంది హాజరయ్యే భారీ బహిరంగ సభ నవ చైతన్యంతో బ్రహ్మాండంగా సక్సెస్ అయిందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తరలిరావడం వైయస్సార్ పార్టీ పతనానికి దోహదం పడిందని శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు పిలుపునిచ్చిన నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ తరపున నిర్వహించే ఏ కార్యక్రమానికైనా తెలుగుదేశం పార్టీ అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి ప్రభంజనంలా పోటెత్తడాన్ని గుర్తు చేసుకుంటూ శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి కూడా వేలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతోంది అని తెలిపారు.

## మహానాడు సూపర్ సక్సెస్ : టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** ఈ నెల 27, 28,29 తేదీ లలో కడప జిల్లాలో నిర్వహించిన మహానాడు ను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సూపర్ సక్సెస్ చేశారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ మొదటి రెండు రోజులు లో జరిగిన సమావేశంలో 25 వేలకు పైగా పార్టీ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేశారని, మూడో రోజు పార్టీ బహిరంగ సభలో ఆశించిన సంఖ్య కంటే ఎక్కువ గా 6 లక్షలు కు పైగా పార్టీ శ్రేణులు , ప్రజలు పాల్గొన్నారని,ఈ మహానాడు రాయలసీమ పార్టీ చరిత్రలో సరి కొత్త రికార్డు సృష్టించిందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వీయ పర్యవేక్షణలో మహానాడు



అద్భుతంగా అన్ని సౌకర్యాలతో ఖచ్చితత్వం తో ,ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయ వంతంగా నిర్వహించారని, మహానాడు 2025 తెలుగు దేశం పార్టీ కి , రాష్ట్రానికి దిశ దశ చూపించిందని, జగన్ పాలనలో సర్వ నాశనం అయిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలోకి తెచ్చేవిధం గా రాష్ట్ర పునర్నిర్మాణానికి దిశా దశ , మార్గ సూచిక ఇచ్చిందని, పార్టీ మరో 40 ఏళ్ళు పటిష్టం గా ఉండటానికి నారా లోకేష్ సూపర్ సిక్స్ శాసనాలను మహానాడు ముందు ఉంచి ఆమోదింపచేసి పార్టీ కి నూతన శక్తికి మార్గం చూపారన్నారు. ?సూపర్ సిక్స్ పథకాలు అమలు లో భాగంగా ఆగష్టు లోపు మరో మూడు సంక్షేమ పథకాలు , తల్లికి వందనం , అన్నదాత సుఖీభవ , మహిళలకు ఉచిత బస్సు అమలును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించాలని తెలిపారు.

## కావలి ఎమ్మెల్యేతో శ్రీకాళహస్తి కోటేశ్వర బాబు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డిని కావలిలో నివాసములో మర్యాదపూర్వకంగా సంఘ సేవకులు శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఇన్చార్జి,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.





## శివయ్య సేవలో జార్కండ్ చీఫ్ సెక్రటరీ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు జార?ండ్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ టు సీఎం అవినాష్ కుమార్ ఐ.ఏ.ఎస్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.

## కోర్టు ఆదేశాలు పట్టించుకోని శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు కోర్టు ఆదేశాలు పట్టించుకోకుండా 18 మందిలో కొంత మందిని తీసివేసి అధికార పార్టీ వారిని నియమించుకోవాలని దేవస్థానం అధికారులు చూస్తూ ఉన్నారని సంబంధిత బాధితులు తెలిపారు. 15 సంవత్సరాలుగా సేవ చేస్తున్న వారిని వెన్నుపోటు పొడిచే విధంగా. పావులు కదపడంపై అన్యాయమని బాధితులు వివిధ సంఘాలు. పార్టీలు దగ్గర తిరిగి న్యాయం చేయమని కోరుతున్నారు. ఇప్పటికైనా 18 మందికి జీతభత్యాలు ఇవ్వాలని శివసేవకులు కోరుతున్నారు. మా సమస్య పట్ల పార్టీలకతీతంగా అందరూ ఈ శివసేవకులకు అండగా నిలవాలని కోరారు.

## అహిల్యాబాయ్ హెూల్కర్ 300వ జయంతి వేడుక

**పుత్తూరు, మేజర్‌నూస్:** భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు పవిత్రమూర్తి అహిల్యాబాయ్ హెూల్కర్ 300 వ జయంతి బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషిధ రాజు ఆధ్వర్యంలో నగిరి నియోజవర్గంలోని పుత్తూరు మండలంలో హిమజ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె విద్యార్థులకు అహిల్యాబాయ్ హెూల్కర్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం నిషిధ రాజు మాట్లాడుతూ అహిల్యాబాయ్ హెూల్కర్ దూరదృష్టిగల సుపరి పాలకురాలిగా, ధార్మిక, సేవ సంస్కృతి రక్షణలో వారి సేవలను స్మరిస్తూ దేశం యొక్క సాంస్కృతిక చైతన్యం, ఆధ్యాత్మిక పరంపరను పునరుజ్జీవింప చేయడంలో చారిత్రక కృషి సల్పిన పవిత్రమూర్తి అహిల్యాబాయి హెూల్కర్ అన్నారు. పవిత్రమూర్తి అహిల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పుత్తూరు మండలం మాజీ అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలు భువనేశ్వరి, సీనియర్ నాయకులు వెంకటరామరాజు, మహిళా మోర్చా నాయకులు వేదవల్లి, హిమజా సంస్థ చైర్మన్ సురేందర్ రాజు, అధ్యాపకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మామిడి ఊజీ బుట్టలను సద్వినియోగం చేసుకోండి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు రాయితీపై అందించే మామిడి ఊజీ బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారిని సంతోషి కుమారి తెలిపారు. సోమవారం నుంచి రొంపిచెర్ల మండలానికి చెందిన రైతులకు చౌడేపల్లి ఉద్యానవన కేంద్రంలో ఈ ఊజీ బుట్టలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క ఊజీ బుట్ట, 3టాబ్లెట్స్ కలిపి రూ.11లకు ఇస్తామన్నారు. ఒక ఎకరానికి 8 బుట్టలు చొప్పున గారిష్టంగా ఒక్కొక్క రైతుకు 40బుట్టలు వరకు రాయతీపైన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, వన్‌బి, భూమి పట్టాదారు పాసుపుస్తకాలు జిరాక్సులు తీసుకొని రావాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఏర్పేడు మండలం వైయస్సార్ పార్టీ అధ్యక్షులుగా కూనాటి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండ లం వైయస్సార్ పార్టీ అధ్యక్షులుగా కూనాటి రమణయ్య యాదవ్. ఉపాధ్యక్షులుగా రాజారెడ్డి, ముని కృష్ణారెడ్డి. ఇతర కార్యవర్గ కమిటీ సభ్యులను మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యక్రమాల్లో స్వర్గ పాల్గొనాలని కోరారు. అధికార పార్టీ అక్రమాలు ప్రతినిత్యం ప్రశ్నించాలని కోరారు.

ఏర్పేడు మండల నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఘనంగా సన్మానించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తామందరం కష్టపడి పనిచేస్తామని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం వారి కోసం పోరాడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ,మోహన్ రెడ్డి, నారాయణ, లోకనాథం రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వేణు, ముని కృష్ణారెడ్డి, గాలి నాయుడు, జల్లి ప్రసాద్, చంగల్ రాయులు, గోవర్ధన్‌రెడ్డి, పెరుమాళ్, సీతారామరెడ్డి పాల్గొన్నారు.



## పురపాలక సంఘం అభివృద్ధే నా లక్ష్యం ఎమ్మెల్యే విజయశ్రీ




**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం చైర్మెన్ రబ్బల శ్రీ మంత్ రెడ్డి, ఆధ్వర్యంలో శుక్రవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధిదులుగా సూళ్లూరుపేట శాశన సభ్యులు డా. ఎన్.విజయశ్రీ, ముఖ్య అధిదులుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కో ఆప్. సభ్యులు కళత్తూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభు త్వంలో అభివృద్ధి జరుగ లేదని పేర్కొన్నారు. ఇందుకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ మీజూరు రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతప్రభు త్వంలో సూళ్లూరుపేట, మున్సిపాలిటి అభివృద్ధి జరిగిందని దీనికి సంబందించిన లెక్కలతో సహా సూపిస్తామని అన్నారు. గత పాలనలో అభివృద్ధి పనులకు అజెండాలో పొందు పరచామని కాంట్రాక్టర్లు వెళ్లి పోవడంతో పనులు ఆగడం జరిగిందని అన్నారు. దీంతో చైర్మెన్ దబ్బల మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో జరుగ వలసిన అభివృద్ధి పనులకు సహకరించి ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ. రోడ్లు, వేసి కౌన్సిల్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలన్నారు. సూళ్లూరుపేట పురపాలక సంఘం అభివృద్ధికి 2 కోట్లు రూపాయిలు నిధులను రాష్ట ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే విజయ శ్రీ తెలయ చేశారు. సూళ్లూరుపేట మున్సిపల్‌లో ఉన్న 25 వార్డులకు సంబంధించి కమీషనర్ కె.చిన్నయ్యను అడిగి తెలుసుకన్నూరు. త్వరలోనే సూళ్లూరుపేట అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అంతే కాకుండ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిస్కారం చేసి పట్టణ అభివృద్ధే నా లక్ష్యం అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు కావలసిన అవసరాల ను గుర్తించి వాటి పురస్కారం కోసం కృషి చేస్తామని అన్నారు.



## కనీవినీ ఎరుగని రీతిలో కడప తెలుగు మహానాడు విజయవంతం

**టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కడపలో జరిగిన తెలుగు మహానాడు కార్యక్రమం కనీవినిఎరుగని రీతిలో విజయవంతం అయిందని, కడప జిల్లా మొత్తం పసుపు మయంగా మారిందని ఎందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటు న్నానని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఆశయాలు మేరకు ప్రపంచ తెలుగు వారు గర్వపడే విధంగా మహానాడులో నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యుదయానికి పార్టీ కట్టుబడి ఉంటుందని ఈ మహాసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేయడం జరిగిందని ఆయన కొనియాడారు. చిత్తూరు ఉభయ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావడం హర్షనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నిర్ణయాలు తీసుకున్నారన్నారు. యువగళం, శ్రీ శక్తి తదితర శాసనాల ద్వారా యువకులకు మహిళలకు అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. మహిళలు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు శ్రీశక్తి శాసనాలు ఉపకరిస్తాయన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాయలసీమకే తలమానికంగా కడప ఉక్కు పరిశ్రమలు 12 రోజులలో పనులు ప్రారంభించి, పూర్తి చేసి నేనే ప్రారంభిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పడం




హర్షణీయమన్నారు అలాగే అమరావతి రాజధాని పనులు కూడా వేగవంతమైన పూర్తి చేస్తామని, రాయలసీమ వాసులకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని చంద్రబాబునాయుడు చెప్పడం సంతోష్కరమన్నారు, పోలవరం ప్రాజెక్టు కూడా 2027 డిసెంబర్ కవిత పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ తిరుపతి నుండి భారీ సంఖ్యలో మహనాడు కు తరలి వచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కడపలో జరిగిన మహానాడు కార్యక్రమం భారీ స్థాయిలో విజయవంతం అయినది దీంతో అందరికీ శుభదాయకమని ఆయన సూచించారు ఈ విలేకరుల సమావేశంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, రవి శంకర్ యాదవ్, నాగ ప్రసాద్, సుదాకర్, రామారావు, గంజి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.